



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శనివారం 23 ఆగస్టు 2025 పేజీలు 12


## జిహెచ్ఎంసి పరిధిలో ముమ్మరంగా

# రోడ్డు సేఫ్టీ డ్రైవ్

- పనుల పురోగతిపై జిహెచ్ఎంసి కమిషనర్ మానిటరింగ్. వేగంగా పూర్తికి దిశా నిర్దేశం
- రోడ్ల మరమ్మతు ఫిర్యాదులపై సత్వర స్పందనకు జిహెచ్ఎంసీకి నెటిజన్ల ప్రశంసలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ముమ్మరంగా రోడ్ సేఫ్టీ డ్రైవ్ పనులు ముమ్మరంగా సాగుతున్నారు. ఇప్పటివరకు ఈ డ్రైవ్ లో భాగంగా ఇంజనీరింగ్ విభాగం గుర్తించిన 12696 గుంతలకు గాను నేటి వరకు 9,899 గుంతలను పూడ్చింది. అలాగే దెబ్బతిన్న 506 క్యాచ్ పిట్ లకు మరమ్మతులు చేపట్టింది.దెబ్బతిన్న 287 క్యాచ్ పిట్ కవర్లను తొలగించి కొత్త వాటిని అమర్చారు. 7 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు చేపట్టారు. లిసత్వర స్పందన... నెటిజన్ ల ప్రశంస గ్రేటర్ లో వర్షాలు తగ్గుముఖం పట్టడం, పండుగలకు సమయం దగ్గర పడడంతో దెబ్బ తిన్న రోడ్ల పునరుద్ధరణ కు జీహెచ్ఎంసీ యుద్ధ ప్రాతిపదికన పని చేస్తుంది. నగర అంతర్గత రోడ్లతోపాటు గ్రేటర్ పరిధిలోని జాతీయ రహ దారుల మరమ్మత్తు పనులను కూడా జిహెచ్ఎంసి చేపడుతుంది. మిగతా 2లో

## ముఖ్యమంత్రి సహాయ నిధి

# పేదల పాలిట వరం



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఎంతోమంది పేదలు ఆర్థికంగా ఉపశమనం పొందగలుగుతున్నామని, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న సామాన్యులకు వైద్యభారం తగ్గుతుందని టీపీసీసీ స్టార్ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు తమ ఆర్థిక ఇబ్బందుల రీత్యా మధుయాష్కీ సంప్రదించగా స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. ఎల్బీనగర్ నియోజకవర్గం లోని చంపాపేట్ డివిజన్ లక్ష్మీ గణేష్ నగర్ కాలనీ వాసి జి రవీందర్ కుమారుడు స్టమక్ తో బాధపడుతుండగా డాక్టర్లు వారికి అత్యవసర పేగు ఆపరేషన్ ప్రైవేట్ ఆసుపత్రిలో చేయించడం జరిగింది. ఈ యొక్క విషయాన్ని చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ దృష్టికి తెలియపరచడంతో వెంటనే టిపిసిసి చైర్మన్ మధుయాష్కి గౌడ్ వివరించడంతో వెంటనే స్పందించి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 60 వేలు చెక్కుని మంజూరు చేయడం జరిగింది సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించి.. చెక్కులను ఎల్బీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షమేనని వారి సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంతోమంది సీఎం రిలీఫ్ ఫండ్ పొందడం ద్వారా ఆర్థిక ఉపశమనం పొందగలుగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కుట్ల నరసింహ యాదవ్, కొత్తపేట డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్, మహిళా నాయకురాలు స్వర్ణ మాధవి, నాయకులు గోపాల్ ముదిరాజ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ సభను విజయవంతం చేద్దాం

## నరేన్ గార్డెన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



మియాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి మియాపూర్ నరేన్ గార్డెన్ లో ఈ నెల 24 న తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అధ్యక్షతన జరగ నున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా శుక్రవారం కూకట్‌పల్లి శాసన సభ్యులు మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్లు కొమిరిశెట్టి సాయిబాబా, మాధవరం రంగారావు, మిగతా 2లో

# ట్రాన్స్ జెండర్లకు ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వం

## టీపీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ట్రాన్స్ జెండర్లు గౌరప్రదమైన జీవనం సాగించేందుకు వారికి ఉపాధి కల్పిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ఈ విషయమై శుక్రవారం మాట్లాడుతూ మూడో ప్రజాతి అయిన ట్రాన్స్ జెండర్లకు సమాజంలో సరైన గౌరవం లేదన్నారు. దాని వల్ల వారు యాచన చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు.దాని వల్ల వారికి అడుగడుగునా అవమానాలు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. అయితే మానవత్వ కోణంలో వారికి కూడా గౌరవప్రదమైన జీవితం అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వారికి ప్రభుత్వ,ప్రైవేట్ కార్యాలయాల్లో సెక్యూరిటీ విభాగాల్లో ఉపాధి కల్పన చేస్తోందన్నారు.ఇప్పటికే పలువురికి ట్రాఫిక్ పోలీసు విభాగంలో ట్రాఫిక్ అసిస్టెంట్ గా నియమించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇంకెన్నో సంక్షేమ కార్యక్రమాలకు రూపుదిద్దుతోందన్నారు.జీహెచ్ఎంసీ,ఆర్టీసీ, హెచ్ఎండీఏ తదితర రంగాలలో ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ ఉద్యోగాలలో నియమించాలని సర్కార్ యోచిస్తోందన్నారు.ప్రభుత్వం కల్పించే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా విద్యార్హతలు,నైపుణ్యాల ఆధారంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించి ప్రొఫెషనల్లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.దీనివల్ల ట్రాన్స్ జెండర్లు కేవలం ఉపాధి పొందడమే కాకుండా ఆర్థిక స్థిరత్వంతో పాటు సమాజంలో గౌరవం పొందే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు.

# సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకవెళ్ళండి.. పార్టీ బలోపేతానికి కృషి చేయండి

## – అంజన్ కుమార్ యాదవ్ – ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్..జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని మాజీ ఎంపీ, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. అంజన్ కుమార్ యాదవ్ భరోసా కల్పించారు. చాయ్ పే చర్చా కార్యక్రమంలో భాగంగా శాస్త్రినగర్ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎన్నో సమస్యలతో కాలం వెళ్ళబుచ్చారు. ఆ పార్టీ నేతలకు తప్ప సామాన్యప్రజల సంక్షేమానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని బస్తీలలో నిత్యం పర్యటించి ప్రజా సమస్యల పరాష్కారానికి అవసరమైన అభివృద్ధి పనులపై వారితో చర్చించి ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికలపై ఆయన మాట్లాడుతూ అనుకోకుండా వచ్చిన ఉప ఎన్నికలను పురస్కరించుకొని ప్రజలకు నిస్వార్థ సేవ చేయు నాయకుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉండడం ఎంతో అవసరం. కుటుంబ సభ్యులుగా ఉన్న పీజేఆర్ అనంతరం అలాంటి నాయకుని కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఎంపిగా నేను చేసిన సేవల కారణంగా జూబ్లీహిల్స్‌తో పాటు 6 సెగ్మెంట్‌ల ప్రజలకు దగ్గరగా ఉంటు వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నాను. పార్టీకి నేను అందజేసిన సేవలను గుర్తుంచి నాకు అవకాశం ఇచ్చినా లేక హైకమాండ్ నిర్ణయానికి కట్టు బడి టికెట్ ఎవ్వరికి కేటాహించినా మనమందరం కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, పోతరాజు నర్సింగ్, బస్తీ అధ్యక్షులు బాల్‌రాజ్, విట్టల్, వెంకటేష్ గౌడ్, పోష్పాల్, వెంకటేష్ , మల్లేష్ , సంతోష్ , సత్యవతి, సక్కుబాయి, స్వర్ణలత, మంగ, నర్సింహా, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్లో బ్రహ్మకుమారిస్ రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ లో బి కె ఉమా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో డాక్టర్ రెనాల్ట్ రోస్ బ్లడ్ సెంటర్ హైదర్ నగర్, కెపిహెచ్బి 50 నుండి 100మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి మెడిటేషన్ సెంటర్ సభ్యులు బికె రాజయోగిని సరోజ బిహంజీ బికె ఉమా, బికె ప్రవీణ్ కుమార్, బికె శ్రీనివాస్ చారి. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు మట్టి శ్రీనివాస్ బుర్రి యాదగిరి మక్కల సత్యనారాయణ కుమ్మరి బాలరాజ్ పి. మాధవరావు యాదవ్ శ్యామ్ మోహన్ మహేష్ రాజు గౌడ్ కుమ్మరి బాలరాజ్ మల్లేష్ యాదవ్ చందు యాదవ్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రం ఈడి, ఐటి సంస్థలను పావులుగా వాడుకుంటుంది : సిందం శ్రీకాంత్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, ఉన్నతమైనటువంటి పదంలో ఉన్న తమ ప్రత్యేక పార్టీ నాయకుల మీద తప్పుడు అభియోగాలు మోపి కేంద్ర దర్యాప్తు సంస్థలైనటువంటి ఈడి, ఐటి వంటి సంస్థలను పావులుగా వాడుకొని ప్రత్యర్థి పార్టీలను ఇబ్బందుల పాలు చేయడానికి ఒక సులువైన మార్గంగా ఉంటుందని సిందం శ్రీకాంత్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ పార్లమెంట్ సాక్షిగా అనేకమార్లు ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసే విధంగా వ్యవహరిస్తుంది అనడానికి నిలువెత్తు నిదర్శనం ఇటీవల పార్లమెంట్లో ప్రవేశపెట్టిన “30 రోజులు అరెస్ట్ అయిన ప్రజాప్రతినిధులను, వారి రాజ్యాంగ పదవిలో నుంచి తొలగించి బిల్లు అని ప్రముఖ న్యాయవాలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సిందం శ్రీకాంత్ తీవ్రంగా ఆక్షేపించారు. ఒకవేళ ఈ బిల్లు గనుక చట్ట రూపం దాలిస్తే కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన తమ ప్రత్యర్థి పార్టీ నాయకుల ఎవరిని ప్రశ్నించకుండా వారి గొంతు నొక్కడానికి, వారిని భయభ్రాంతులకు గురిచేసి, వారిని పదవుల నుంచి తొలగించడానికి, ఈ చట్టం ఒక ఆయుధంగా వాడే ప్రమాదం ఉందని ఆయన అన్నారు. గత సంవత్సరం అమల్లోకి వచ్చిన బిఎన్ఎస్ఎస్ చట్టం ప్రకారం 10 సంవత్సరాల కంటే లోపు శిక్ష ఉన్నటువంటి కేసులో నిందితుడిగా ఉన్న వ్యక్తిని 40 రోజుల్లోపు ఎప్పుడైనా 15 రోజులు వరకు తమ కస్టడీకి తీసుకొని అధికారం ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీస్ కి కట్టబెట్టిందని, తద్వారా ఒక వ్యక్తిని 30 రోజులు అరెస్ట్ చేసి కస్టడీలో ఉంచడం పెద్ద కష్టమైన పని కాదని ఆయన అన్నారు. బిజెపి పార్టీకి ప్రజాస్వామ్యం మీద ఏమాత్రం నమ్మకం లేదా తమ అనుకున్నది సాధించడానికి ఈ రకంగా చీకటి చట్టాలు చేసే కుట్రలు దేశంలో అమలు చేస్తుందని ఆయన విమర్శించారు.

# నూతన సాంకేతిక విధానాలనతోనే డిజిటల్ ల్యాండ్ సర్వే అండ్ మ్యాపింగ్ సాధ్యమవుతుంది

## ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఆధునిక సాంకేతిక విధానాలను అనుకరిస్తూనే గ్లోబల్ పొజిషనింగ్ సిస్టమ్‌లు వంటి పరికరాలను ఉపయోగిస్తూ భూమి ఉపరితలానికి సంబంధించిన సర్వే చేయడం, డిజిటల్ డేటాను ప్రాసెస్ చేస్తూ డిజిటల్ మ్యాప్‌లను తయారుచేయడం ఖచ్చితంగా పాటించినపుడు డిజిటల్ ల్యాండ్ సర్వేయింగ్ అండ్ మ్యాపింగ్ పూర్తవుతుందని గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ సహకారంతో సివిల్ ట్రాన్స్ పోర్టేషన్ ఇంజనీరింగ్, మేనేజిమెంట్ టెక్నాలజీ విభాగాలు సంయుక్త ఆధ్వర్యంలో డిజిటల్ ల్యాండ్ సర్వేయింగ్ అండ్ మ్యాపింగ్ పై రెండు రోజుల శిక్షణా తరగతులను డైరెక్టర్ శుక్రవారం 22 ఆగస్టు, 2025న ఎస్కీ లో ప్రారంభించారు. మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లో పనిచేస్తున్న 20 మంది ఇంజనీర్లకు ఎస్కీ ద్వారా డిజిటల్ ల్యాండ్ సర్వేయింగ్ అండ్ మ్యాపింగ్ పై నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరంలో భూ సర్వే లో పాటించాల్సిన మౌలిక సూత్రాలను ఖచ్చిత%శీ%గా నిర్వహించిన తరువాత కూడా స్వతంత్ర తనిఖీలు, ధృవీకరణల తో మరొక్కసారి పరిశీలించుకోవడం వలన ఒక నిర్దిష్ట ప్రాంతానికి సంబంధించిన డిజిటల్ ల్యాండ్ సర్వేయింగ్, మ్యాపింగ్ ప్రాజెక్టు పూర్తవుతుందని అన్నారు. ల్యాండ్ సర్వేయింగ్ లో లైడార్ సర్వే తో పాటుగా డ్రోన్ మ్యాపింగ్ లో రియల్ టైం కీనెమాటిక్, పోస్ట్ ప్రాసెస్ కీనెమాటిక్ పద్ధతుల ద్వారా ప్రతీ ఇంచు భూమి వివరాలు మనకు సులభంగా తెలిసిపోతాయని డాక్టర్ రామేశ్వర్ రావు అన్నారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ హెచ్ ఆర్ జనరల్ మేనేజర్ డాక్టర్ సుధీర్ కుమార్ న్యాతాని మాట్లాడుతూ డ్రోన్



సాంకేతికత భూ సర్వే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చిందనంటూ ఇది భద్రతను పెంచడం, సామర్థ్యాన్ని మెరుగుపరచడం, ఖచ్చితత్వాన్ని పాటించడం ద్వారా వేగవంతమైన డేటా సేకరణ సాధ్యమవుతుందన్నారు. డ్రోన్ టెక్నాలజీతో స్పష్టత గల 3డి మోడల్స్ మ్యాప్స్ తయారీకి సహాయపడు తుందన్నారు.సమావేశంలో మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ హెచ్ ఆర్ ఎజిఎం సురేంద్ర కుమార్ మాట్లాడుతూ భూ అభివృద్ధిలో కావాల్సిన మౌలిక సదుపాయాల ప్రణాళిక, భూవినియోగంలో ఖచ్చితమైన కొలతలు, వివరమైన మోడల్స్ డ్రోన్ టెక్నాలజీ అందిస్తుందన్నారు. సమావేశంలో ఎస్కీ సివిల్ ట్రాన్స్ పోర్టేషన్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ ఆర్.వెంకట్ రెడ్డి, మేనేజిమెంట్ టక్నాలజీ హెడ్ డాక్టర్ యు. జ్యోతి, డాక్టర్ కే.భరత్ శిక్షణ కార్యక్రమం

# కూన శ్రీనివాస్ గౌడ్‌కు ఆహ్వానం



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గాజులరామారం శ్రీశ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు శుక్రవారం కెకెయం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ని కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో శ్రీశ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం గేట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్ ని ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేన గుప్తా, నర్సింహ రెడ్డి, శ్రీరాములు, యాదగిరి తదితరులు పాల్గోన్నారు.

# కేటీఆర్ సభను విజయవంతం చేద్దాం

**మొదటి పేజి తరువాయి :**శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి హాల్ లోని ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ తెలంగాణ ప్రజల పార్టీ అని,కేసీఆర్ పాలన బాగుందన్న అభిప్రాయం ప్రజల్లో ఉందని అన్నారు.బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పై ఉందని పిలుపునిచ్చారు.ఈ ఆత్మీయ సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# జిహెచ్ఎంసి పరిధిలో ముమ్మరంగా రోడ్డు సేఫ్టీ డ్రైవ్

**మొదటి పేజి తరువాయి :** పనుల పురోగతినిలికమిషనర్ ఆర్ వి కర్ణన్‌లి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. పనులు వేగంగా జరిగేలా అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి నగర ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు జీహెచ్ఎంసీ వేగంగా స్పందిస్తుంది. హైటెక్ ఆర్‌ఓబీ ఫ్లైఓవర్ రోడ్డు మార్గంలో ఉన్న పెద్ద గుంతలకు పూడ్చి వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చూడాలనీ సామాజిక మాధ్యమాల వేదికగా జీహెచ్ఎంసీ అధికారులను కోరుతూ .. గుంతల ఫోటోలను పోస్ట్ చేశారు. ఐటీ కారిడార్‌లోని ఈ కీలక మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రహదారి భద్రత సమస్యలను పరిగణనలోకి తీసుకున్న జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ బృందాలు గుంతలను పూడ్చి, కొత్త రహదారి వేసింది.రోడ్డు మరమ్మతుల ఫిర్యాదుల పై స్పందించిన జీహెచ్ఎంసీ నీ సామాజిక మాధ్యమాల వేదికగా నెటిజన్ లు ప్రశంసించారు. లికావలి చంద్రకాంత్‌లి శుక్రవారం సోషల్ మీడియా లి%శ% వేదికగాలి స్పందిస్తూ %-% హైటెక్ ఆర్‌ఓబీ ఫ్లైఓవర్ మార్గంలో పెద్ద పెద్ద గుంతలు పూడ్చి కొత్త రహదారి వేసిన జీహెచ్ఎంసీకి లిధన్యవాదాలు.లి దీని వలన ప్రయాణికులు సురక్షితంగా, సులభంగా, వేగంగా రాకపోకలు సాగుతాయి” అని పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ, కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను ట్యాగ్ చేశాడు.అంతర్గత రోడ్లు మరమ్మత్తులు , పరిరక్షణ, రవాణా భద్రతకు జీహెచ్ఎంసీ ఇస్తున్న ప్రాధాన్యతను మరోసారి తెలియజేసినట్లు అయ్యింది.

# హౌసింగ్ బోర్డు కాలనీలోని ఖాళీ స్థలాలను విక్రయించవద్దు స్థానికంగా ప్రజల అవసరాలకు కేటాయించాలి

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని ఖాళీ స్థలాలను విక్రయించవద్దని స్థానికంగా ప్రజల అవసరాలకు కేటాయించాలని హౌసింగ్ బోర్డు వీసీ గౌతమ్ ను శుక్రవారం ఆయన ఛాంబర్లో కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వినతి పత్రం అందజేశారు. హౌసింగ్ బోర్డు కమ్యూనిటీ హాల్ ను ఆధునిక హంగులతో నిర్మించాలని, మహిళా పార్కు వద్ద జేఎన్టీయూ హైటెక్ సిటీ రోడ్డులోని ఖాళీ స్థలాన్ని పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం కేటాయించాలని కోరారు, సిద్ధి వినకాయక స్వామి ఆలయానికి అనుకొని ఉన్న ఖాళీ స్థలాన్ని ఆలయానికి కేటాయించాలని అన్నారు. చర్చ్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని, ఖైత్లాపూర్ వద్ద స్థానిక గ్రామస్థుల కోసం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. మహిళలు, సీనియర్ సిటిజన్స్ భవనాలకు స్థలం కేటాయించాలని కోరుతూ పలు వినతి పత్రాలను అందజేశారు. హౌసింగ్ బోర్డు వీసీ స్పందించి కాలనీలో అందుబాటులో ఉన్న స్థలాల వివరాలను పరిశీలించి కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి తరలిన బీజేపీ నాయకులు అరెస్ట్






మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ లో నెలకొన్న ప్రజా సమస్యలు, నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ శనివారం సచివాలయం ఎదుట బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడు ఎన్.రాంచందర్ రావు ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన శాంతియుత నిరసన కార్యక్రమానికి తరలి వెళుతున్న మల్కాజిగిరి బీజేపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశా రు.ఈ సందర్భంగా అరెస్ట్ అయిన బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ముది రాజ్, జిల్లా కోశాధికారి జీడీ బాలచందర్ గౌడ్ మాట్లాడుతూ అక్రమ అరెస్ట్ లతో ప్రజా ఉద్య మాలను అణచ లేరన్నారు. ప్రజల సమస్య లు పరిష్కరించాలని బీజేపీ ఆధ్వర్యంలో తలపెట్టిన శాంతియుత నిరసన కార్యక్రమా నికి వెళుతున్న తమను అరెస్ట్ చేయడం గర్హనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గణేష్, శ్రీ హర్ష తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో సంతోషిమాత ఉద్యాపన పూజలు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : పాత మల్కా జిగిరి ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకుని 'శ్రీ సంతోషిమాత ఉద్యాపన' పూజా కార్యక్ర మం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ లు నిరుగొండ జగదీష్ గౌడ్, నిరుగొండ మంజులా గౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి హాజరై, దేవాల యంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి యేటా మాదరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీ సంతోషిమాత ఉద్యాప న పూజా కార్యక్రమం వైభవంగా నిర్వహించా మని తెలిపారు. ప్రతి ఒక్కరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అమ్మవారి దయతో మల్కాజిగిరి ప్రజలు అందరూ సుఖ సంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




శ్రావణ మాసం ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకొని ఖైరతాబాద్ మహిళా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం (తుమ్మల బస్తి) వారి ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి విజయ రెడ్డి కి పసుపు కుంకుమ అందజేశారు, కార్యక్రమంలో మంగళపల్లి సునీత (అధ్యక్షురాలు,) తులసి (ఉపాధ్యక్షురాలు) కోశాధికారి ఏం. లావణ్యతో పాటు డైరెక్టర్లు సభ్యులు పాల్గొన్నారు. మేజర్ న్యూస్/ హైదరాబాద్

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర దోహదం : ఎంపీడీవో బాలశంకర్

మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పనుల జాతర కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎంపీడీవో బాలశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నోముల గ్రామంలో రూ. 70 వేలు ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను ఎంపిడివో ప్రారంభించారు. మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులను, ఉపాధి హామీ పనిచేసే వికలాంగ కూలీలను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ నిధుల ద్వారా ఇందిరా మహిళా శక్తి ఉపాధి భరోసా కింద పశువుల పాకలు, గొర్రెల షెడ్లు, కాంపోస్టు గుంతలు , నర్సరీల పెంపకం, జలనిధి కింద చెక్ డ్యామ్ల నిర్మాణాలు చేపట్టవచ్చని తెలిపారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ , ఆర్డబ్ల్యూఎస్ శాఖల ఆధ్వర్యంలో గ్రామీణ రహదారులు తాగునీటి సరఫరా పనులు చేపట్టవచ్చని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో మూత్రశాలల నిర్మాణం తదితర గ్రామాభివృద్ధికి అవసరమయ్యే పనులు ఈ పనుల జాతరలో చేపట్టేందుకు కృషి చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సుధా, పంచాయతీ కార్యదర్శి సుభద్ర దేవి, ఫీల్డ్ అసిస్టెంట్ రుక్మిణి, కారోబార్ భాస్కర్, వీవోఏ గీతా, పారిశుద్ధ్య కార్మికులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సహకార సంఘాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టండి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః మహిళా సహకార సంఘాలు,స్ట్రీట్ వెండర్స్లను సొసైటీలుగా ఏర్పాటుచేసి,ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రంగాలను సహకార రంగ పరిధిలోకి తీసుకువచ్చి,విస్తరింపజేయాలని,వారి ఆర్థిక బలోపేతానికి ప్రత్యేక కృషి చేయాలన్నారు. వివిధ రంగాల్లో ఉన్నటువంటి వ్యాపారులకు ముందుగా అవగాహన కల్పించి,నూతనంగా మహిళా సహకార సంఘాలు,వీధి వ్యాపారస్థుల సహకారర సంఘాలు, చౌక దుకాణాల సహకార సంఘాలు సంఘాలకు రిజిస్ట్రేషన్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆమె సంబంధిత అధికారులను సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి. ముకుందరెడ్డి, జిల్లా సహకార అధికారి డా .జె. ప్రసన్న,యు.సి.డి. జాయింట్ కమీషనర్ దేవేందర్రెడ్డి, డి. ఆర్.సి. ఎస్. శ్రీరామ్, అసిస్టెంట్ రిజిస్టర్ రాంమోహన్తోపాటు వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సేఫ్టీపై ఎక్కువ అవగాహన కల్పించి కార్మికుల ఆరోగ్య భద్రతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కార్మికుల ఆర్యోగ భద్రతకోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. జిల్లాలోని పరిశ్రమలు,ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో భద్రతాపరంగా ప్రమాణాలను తనిఖీ చేసి ఏటువంటి ప్రమాదాలు జరుగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోనిన సమావేశ మందిరంలో ఫైర్ సేఫ్టీపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థాయి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర ఆఫ్ ఫ్యాక్టరీస్ ,జిల్లా ఫైర్ ఆఫీసర్, జి.ఎం. ఇండస్ట్రీస్,కాలుష్య నియంత్రణ మండలి ఏగ్జిక్యూటీవ్ ఇంజనీర్,డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్,బాయిలర్ ఇన్స్పెక్టర్,ఫార్మా,ఫార్ములేషన్ ఫ్యాక్టరీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించి, తగిన దిశా,నిర్దేశం చేశారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించి,కార్మికులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తూ,భద్రతా చర్యలను కచ్చితంగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో వైదేహి,పవన్కుమార్,సురేష్, జాన్సన్,టి. వెంకన్న తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




## జోనల్ సైబర్ సెల్స్ పనితీరును సమీక్షించిన నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ శుక్రవారం తన కార్యాలయంలో జోనల్ సైబర్ సెల్స్ పనితీరును ప్రత్యేకంగా సమీక్షించారు. గత రెండు నెలల్లో చేపట్టిన విధుల పనితీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షాలో ఎన్.సి.ఆర్.పి. ఫిర్యాదులను పరిష్కరించడం, మోసపోయిన డబ్బును తిరిగి ఇప్పించడం, కేసుల ధర్యాప్తు, ప్రజలకు అవగాహన కల్పించడం, రాష్ట్రాలమధ్య సమన్వయం,సిసి. టి.ఎన్.ఎస్.లో సమాచారాన్ని నమోదు చేయడం, జోనల్ సైబర్ సెల్స్ సాధించిన అద్భుతమైన పురోగతిని ఆ వివరాలు ఈ కింద తెలిపిన విధంగా ఉన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో 65.15శాతం పెరుగుదల, 768 కేసుల్లో మొత్తం 1,41,72,664 డబ్బులను తిరిగి ఇవ్వడం జరిగిందని,సిసిటిఎన్ఎస్లో సమాచారం నమోదు చేయడంలో 68శాతం వృద్ధి చెందిందని, ఇది మెరుగైన పనితీరుకు తగిన నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా డి.ఐ.లు,ఎస్.ఐ.లు,పి.సి.లతో నగర పోలీస్ కమీషనర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగితెలుసుకున్నారు. మీరు ఏదైనా సైబర్ నేరానికి గురిఅయితే,వెంటనే మీ దగ్గరలోని జోనల్ సైబర్ సెల్కు లేదా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని, లేకపోతే నేరుగా 1930కు డయల్ చేయాలన్నారు.

## యుపిఎస్సీ సివిల్ సర్వీస్ (మెయిన్) పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః కోఠిలోని చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో యుపిఎస్సి సివిల్ సర్వీస్ (మెయిన్) పరీక్ష నిర్వహణను పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిని శుక్రవారం సందర్శించి పరీక్ష నిర్వహణ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియమించిన అధికారులు పరీక్ష నిర్వహణ తీరు,నిరంతరం పర్యవేక్షణ చేయాలని,పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల హాజరు వివరాలు,పరీక్ష నిర్వహణ తీరు,చేపట్టిన ఏర్పాట్లను ఆమె అడిగితెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా కళాశాలలోని బి బ్లాక్ను తనిఖీలో భాగంగా వెన్యూ సూపర్వైజర్ ప్రేమలత 114 మందికిగాను 109 మంది హాజరుకాగా, మిగతా 5మంది గైర్హాజారు అయ్యారని,నాలుగు రూమ్స్లో ఐదు జామర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ.ఓ.లు బానోతు వేంకటేశ్వర్లు, బాలు నాయక్,పర్యవేక్షకులు రహీం,ప్రవీణ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షుడిగా గోవింద్రాఠికి నియామక పత్రాన్ని అందజేసిన అధ్యక్షులు రాఘవరెడ్డి




అబిడ్స్ జోన్ ఇన్ఛార్జ్,మేజర్న్యూస్ః భాగ్యనగర్ గణేష్ ఉత్సవ కమిటీ కార్య నిర్వాహక సమావేశం గురువారం రా త్రి ఆఫ్జల్గంజ్ సిద్ధిఅంబర్లోని బహేతి భవన్లో జరిగింది. కమిటీ అధ్యక్షులు జి. రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటి ప్రధాన కార్యదర్శి డా. రవి తులా శశిధర్ తరపున గోవింద్ రాఠిని కమిటీ ఉపాధ్యక్షులుగా నియమించినట్లు రాఘవరెడ్డి తెలిపారు. ఈ మేరకు కమిటీ కోశాధికారి శ్రీరామ్ వ్యాస్, ఆలే భాస్కర్,మహిపాల్రెడ్డి, రమేష్తోపాటు కమిటీ సభ్యులు సంజయ్ ఘనాటే,వెంకటేష్, సంజీవ్రెడ్డిలు ప్రత్యేకంగా గోవింద్రాఠిని అభినందలు తెలియజేశారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE MEDCHAL MALKAJGIRI DISTRICT AT MALKAJGIRI
0.S.No. 571 of 2025

Between:
1. Smt. Gampala Sushila, W/o. Late. G.Narasimha Reddy Aged about: 56 years, : Occ: Housewife R/o.H.No. 5-2-10, Rampaly village Keesara, Medchal Malkajgiri. -501301
2.Gampala Tirupathi Reddy, S/o. Late. G.Narasimha Reddy Aged about: 40 years, : Occ: Business R/o.H.No. 5-2-10, Rampaly village Keesara, Medchal Malkajgiri. -501301 ...Plaintiffs No. 1 and 2
And
1.S.Chandra Shekar Reddy, S/o. S. Srinivas Reddy Aged about: 42 years, : Occ: Business R/o. H. No. 1-99, Bongloor Village Ibrahimpatnam Mandal Ranga Reddy District. 2.The Thahasildar Keesara Mandal, Medchal Malkajgiri District.
3. All concerned ..Defendants No.1 to 3
TO
ALL Concerned
Please take this notice that, the above-named Plaintiff's had filed the above suit for declaration to declare the Plaintiff's as the legal heir's of Late G.Narasimha Reddy , who died on 11-07-2022, in respect of below mentioned schedule of property : The said suit is posted on 22-09-2025 before the Hon'ble court . If any persons having any objections about declaring the plaintiffs as legal heirs, please appear before the Hon'ble court at 10. 30 am., and state objections if any, otherwise the matter will be decided on exparte. Schedule of Property All that the Plot No.1 Part East Side, admeasuring 200 Sq. Yards and Plot No. 44 Part East Side, admeasuring 256.5 sq. yards total admeasuring 456.5 Sq.yards in Sy. Nos. 196,198/1 Part and 199 Part, Situated at Rampally Village and Gram Panchayath, Keesara Mandal, Medchal-Malkajgiri District bounded by: North : Neighbours land South: Ghatkesar Road to Kushaiguda Road East : 30' wide road. West : Plot Nos.1 Part and 44 Part.

By order of the Hon'ble Court
R.Kumar Goud
Advocate
# 2-6-358, Jaipuri Colony Nagole,
Hyderabad-68 98483 67780
Counsel for the Plaintiffs

# సంతోషిమానగర్‌లో కార్పొరేటర్ పర్యటన

## దశల వారీగా సమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: నిధుల లభ్య తను బట్టి దశల వారీగా సమస్యలను పరి ష్కరిస్తానని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆమె మౌలాలి డివిజన్ పరిధి లోని సంతోషిమానగర్ లో పర్యటించారు. స్విమ్మింగ్ పూల్ పక్క నుంచి, పిబీ కాలనీ మార్గంలో నూతనంగా వేస్తున్న రోడ్డు పను లను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గున్నాల సునీతశేఖర్ యాదవ్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటిస్తూ సాధ్యమైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని సదరు కాంట్రాక్టర్ కు సూచించారు. కాలనీ వాసులు రోడ్డు సమస్యను తన దృష్టికి తీసుకుని రాగా నే రోడ్డు వేయిస్తుండటంతో వారంతా ఎన లేని సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంకా కాలనీలలో ఎలాంటి సమస్యలున్నా ప్రజలు తన దృష్టికి తీసుకుని వస్తే, జీహె చ్ఎంసీ అధికారులకు ప్రతిపాదనలు పంపి నిధులు తీసుకుని వచ్చి, ఆయా అభివృద్ధి పనులు చేపడతానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, ఇంత వరకూ ఏ పార్టీ నాయకులు తమ కాల నీలో పర్యటించ లేదని, మా సమస్యలను ఎవ్వరూ పట్టించుకోలేదని విమర్శించారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే వివిధ పార్టీల నాయకులు తమ వద్దకు ఓట్ల కోసం వచ్చి ఏదో హడావిడి చేసి వెళ్ళేవారన్నారు. తమ కాలనీలో రోడ్డు సమస్యను ఇటీవలే తామందరం మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కి చెప్పగానే ఆమె వెంటనే స్పందించి, తమ కాలనీలో రోడ్డు వేయించారని కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ జనరల్ సెక్రటరీ వెంకటేష్, శివ, కాలనీవాసులు వెంకటరమణ, ఝాన్సీ, రేఖ శిరీష తదితరులు పాల్గొన్నారు

# 'రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి'

## రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ధర్నా



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః తెలంగాణరాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తు రమేశ్‌బాబు ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని జిల్లాల నుండి వచ్చిన రేషన్ డీలర్లు తమ హక్కులు, డిమాండ్ల సాధనకోసం ఇందిరాపార్కు వద్దగల ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. రేషన్‌డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై డీలర్లు ప్రసంగించారు.తమ గోడును ప్రభుత్వం విన్పించుకోవాలని కోరారు. 5నెలల కమీషన్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే విడుదల చేయాలని , రేషన్ డీలర్లకు గౌరవ వేతనం రూ.5000 క మీషన్ రూ.300వెంటనే ప్రకటించాలని రేషన్ డీలర్లు డిమాండ్ చేసారు. దిగుమతి హమాలి ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. రేషన్ డీలర్ చనిపోతే డీలర్ కుటుంబానికి దహన సంస్కారాలకు రూ.30వేలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు ఇచ్చిన హామీలనే తాము అడుగుతున్నామని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలు చేయడం లేదని ప్రజలకు అన్నం పెడుతున్న చేతులనే ప్రభుత్వం విస్మరించడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేసారు. కరోనా సమయంలో సైతం ప్రాణాలకు తెగించి సేవలు అందించిన రేషన్ డీలర్ల సామాజిక సేవను ప్రభుత్వం పట్టించుకోక పోవడం దారుణమన్నారు. కరోనాలో మరణించిన రేషన్ డీలర్ల కుటుంబాలను ఆదుకోవాలని , వారి కుటుంబాలకు రూప 20లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేసారు. రేషన్ దుకాణాల అద్దెను ప్రభుత్వమే చెల్లించాలని, ఏ నెల క మీషన్ ఆ నెలలోనే ఇవ్వాలని 5నెలలైనా ఇంకా కమీషన్ అందలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రేషన్ డీలర్లు పెద్ద ఓటు బ్యాంక్ అని స్థానిక ఎన్నికల ముంగిట ఉన్న ప్రభుత్వం రేషన్ డీలర్లకు న్యాయం చేసి తమ మద్దతును పొందాలని సూచించారు. రాజమణి, పుణ్యవతి, ఆర్.హనుమాండ్లు ,పి.లక్ష్మీనారాయణ, డి.కిరణ్‌కుమార్‌రెడ్డి, డి.మోహన్ నాయక్, చంద్రశేఖర్,ఆర్.శ్రీనివాస్, వి.రవీందర్‌రావు, మహేశ్, బి.వెంకటేశ్, మోహన్ ,శ్యాం, కొత్త భాస్కర్‌రెడ్డి ,రాజన్న, రామచంద్రం, ఎస్.మోహన్ తదితరలు రేషన్ డీలర్ల నేతలు పాల్గొన్నారు. ప్రతి జిల్లా కార్యవర్గం నుండి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీలక నేతలు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

# వినాయక ఉత్సవాలకు ముమ్మర ఏర్పాట్లు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : భక్తులు వినాయక వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్లో ముమ్మర ఏర్పాట్లను ప్రారంభించారు. హిమాయత్ నగర్ డివిజన్లో విగ్రహాల సేకరణ, ఊరేగింపులకు రోడ్లు అణువుగా ఉండేందుకు చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి చేపట్టారు. బ్లాక్ టాప్ రోడ్లపై గుంతలు, మంచినీటి పైపులైన్ల మరమ్మత్తులు, సురక్షిత విద్యుత్తు లైన్ల ఏర్పాట్లు, పారిశుద్ధ్య నిర్వహణ, ట్రాఫిక్ నిరోధక ఏర్పాట్లు వంటి ప్రధాన విభాగాలను సైతం పర్యవేక్షించారు. జిహెచ్ఎంసి అధికారులు వినాయక నవరాత్రులు ముగిసే వరకు భక్తులకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తూ వినాయక మండప కమిటీలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మండప నిర్వాహకులు సమస్యలు తలెత్తితే కార్పొరేటర్ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు. ప్రజలు ఐక్యతతో, భక్తిశ్రద్ధలతో వినాయక పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని ఆమె కోరారు.

# బతుకమ్మ సంబరాల బ్రోచర్ ఆవిష్కరణ..!!

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః సావిత్రీ బాయి ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ,యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్స్ అండ్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 27 సెప్టెంబర్‌లో బతుకమ్మ, దసరా సంబరాలు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను సావిత్రీబాయి మహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బెల్లం మాధవి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మంత్రి పొంగులేని శ్రీనివాస్‌రెడ్డి బ్రోచర్‌ను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో పవన్(మలేషియా),౨ వామబిందు , బెల్లం మాధవి పాల్గొన్నారు.



# షార్క్ ట్యాంక్ ఈవెంట్లు విద్యార్థుల్లో సృజనాత్మకతకు దోహదపడతాయి



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, వ్యవస్థాపకతను పెంపొందించేందుకు శుక్రవారం ఆక్స్ఫర్డ్ గ్రామర్ హైస్కూల్లో షార్క్ ట్యాంక్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ ప్రార్థన, కరస్పాండెంట్ ప్రభాకర్, డీన్ రామానుజుల, ప్రిన్సిపల్ సిహెచ్ రేఖరావు, ప్రోగ్రామ్ మేనేజర్లు మైఖేల్ ఆశిష్, యోగిత, సుభా శ్రీనివాస్, కోఆర్డినేటర్స్, ఉపాధ్యాయులు పాల్గొని భవిష్యత్ ఆవిష్కరణలపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. మొత్తం 13 బృందాలు సీనియర్, జూనియర్ కేటగిరీలో పాల్గొన్నాయి. రెండు కేటగిరీలలో విజేతలకు ప్రత్యేక జ్ఞాపికలు, నగదు బహుమతులను పాఠశాల యాజమాన్యం అందజేశారు.

### మౌనశ్రీ కి'సినారె - జాతీయ సాహితీ పురస్కార ప్రదానం! !



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సత్య సంగీత ఇంటర్నేషనల్ సంస్థ 2025 సంవత్సరానికి సినారె - సత్య సంగీత జాతీయ సాహిత్య పురస్కారాన్ని సినీ కవి మౌనశ్రీ మల్లిక్ కు ప్రధానం చేసింది. చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ మెయిన్ హాలులో పురస్కార ప్రదానం జరిగింది.ముఖ్య అతిథులుగా మధుసూదనాచారి, %అ% , వంశీ మరియు సినీ, టీవీ రంగ ప్రముఖులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అద్భుతమైన సినీ సంగీత విభావరి జరిగింది.కార్యక్రమ నిర్వహణ: సత్య సంగీత ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు ఓంకార్ రాజు ఆధ్వర్యంలో జరిగింది

# ఘనంగా ఆకాంక్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరంజీవి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ న్యూ సాయి నగర్ లోని రాజేశ్వరి ఓల్డ్ ఏజ్ హోమ్ లో మెగాస్టార్ కొణిదల చిరంజీవి జన్మదిన సందర్భంగా వృద్దులకు వికలాంగులకు స్వీట్స్ పళ్లు భోజనాలు ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సి హెచ్ వి రామారావు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు చిరంజీవి నిర్వహిస్తున్న చిరంజీవి బ్లడ్ బ్యాంక్ ఐ బ్యాంక్ సినీ కార్మికులకు విపత్కర పరిస్థితులలో వారు నిర్వహించే భారీ విరాళాల గురించి వివరించారు. చిరంజీవి నిండు నూరేళ్ళ సుఖ సంతోషాలతో జీవిస్తూ అపన్నులకు అభయ హస్తం అందించాలని మరిన్ని సందేశాత్మక చిత్రాలు నిర్మించి ప్రేక్షకులకు అలరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి మురళి, సీనియర్ జర్నలిస్ట్ ఎర్ర యాకన్న, అంజిబాబు,రామోజీ నవీన్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు




- ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- ఉపాధ్యాయుల ఇతర సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలి
- ప్రభుత్వానికి స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ తెలంగాణ విజ్ఞప్తి

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ( ఎస్ టి ఎఫ్) నేతలు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బషీర్ బాగ్ దేశోద్ధారాక భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్ టిఎఫ్ అధ్యక్షుడు దేవరకొండ సైదులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.పోచయ్య మాట్లాడారు. ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. నగదు రహిత వైద్య పథకానికి సంబంధించిన అన్ని చర్యలను తక్షణమే తీసుకోవాలని కోరారు. జీవో నెంబర్ 25 ను సవరించాలని, ప్రతి పాఠశాలలో కనీసం ఇద్దరూ ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే అందించాలన్నారు. సిపిఎస్ ను రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ విదానాన్ని పునరుద్ధరించాలని కోరారు. జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 420 మంది కాంట్రాక్ట్ లెక్చరర్స్ ను సర్వీస్ క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మె కాలపు జీతాన్ని చెల్లించాలన్నారు. కేజీబీవీ సమగ్ర శిక్షలలో పనిచేసి కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. 317 జీవో ద్వారా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయులందరిని వారి స్థానిక జిల్లాలకు బదిలీ చేయా విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో కాంట్రాక్టు లెక్చరర్స్ యూనియన్ నాయకులు యూనస్, మనోహర్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్దే లక్ష్యంగా ప్రణాళికబద్ధంగా పనులు : కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : చంపాపేట్ డివిజన్ క్రాంతి నగర్ కాలనీ రోడ్ నెంబర్ 2%ం%3 లో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన సీసీ రోడ్ పనులను వంగ మధుసూదన్ రెడ్డి శుక్రవారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ లోని ప్రతి బస్తీ, ప్రతి కాలనీ రహదారులను అధునాతన హంగులతో తీర్చిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు, చంపాపేట్ డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. చంపాపేట్ డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి చంపపేట్ డివిజన్ అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, క్రాంతి నగర్ కాలనీ సభ్యులు జీ.నరేందర్ రెడ్డి, డీ. జనార్ధన్, రామకృష్ణ, మురళి, ఆనంద్, దివాకర్, సత్యనారాయణ, భాస్కర్ రెడ్డి, బలరాంరెడ్డి, శ్యామ్, మితిలేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట : కార్పొరేటర్ మేకల సునీతరాముయాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నానని స్థానిక కార్పొరేటర్ మేకల సునీతరాము యా దవ్ అన్నారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం డివిజన్ పరిధిలోని రామాంజనేయ నగర్ లో 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనం గా నిర్మించనున్న ఆర్ సీసీ పైపులైన్ నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సంద ర్భంగా కార్పొరేటర్ సునీత రాము యాదవ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారా నికి నిరంతరం పాటు పడుతున్నానని తెలి పారు. దశాబ్ద కాలంగా అన్నపూర్ణ సొసైటీ శివగంగా రామాంజనేయ నగర్ తదితర ప్రాంతాలలో మహేంద్ర హిల్స్ నుంచి వచ్చే మురుగు నీటి తో పాటు వర్షాకాలంలో వర్షపు నీరు పొంగి పొర్లి కాలనీలలో ప్రవహించడం తో ఈ సమస్య పరిష్కారానికి ఆర్ సీసీ పైపు లైన్ నిర్మాణ పనులను చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ దివ్య జ్యోతి, బీఆర్ఎస్ సీనియర్ నేత మేకల రాముయాదవ్, డివిజ న్ ప్రధాన కార్యదర్శి బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే ఎర్లీ క్యాన్సర్ రిస్క్ అసెస్మెంట్ అందిస్తున్న అరీట్ హాస్పిటల్స్

## హెచ్ఆర్సి రక్తపరీక్షను హైదరాబాద్‌లో మొదటిసారి ప్రారంభం

హైదరాబాద్, మేజర్ న్యూస్: క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించే (ఎర్లీ క్యాన్సర్ రిస్క్ అసెస్మెంట్) విధానాన్ని విప్లవాత్మకంగా మార్చే దిశగా, అరీట్ హాస్పిటల్స్ ఎపిజెనరెస్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యంతో హెచ్ఆర్సి టెస్ట్‌ను అధికారికంగా ప్రారంభించింది. ఈ రక్తపరీక్ష శరీరానికి ఇబ్బంది కలిగించని విధంగా ఉండి, ట్యూమర్ ఏర్పడకముందే క్యాన్సర్ ముప్పును స్క్రీన్ చేయగలదు. ఇది నిరోధక కేన్సర్ వైద్యంలో ఒక పెద్ద ముందడుగు వేయడమే కాకుండా, క్యాన్సర్ చికిత్సలో అరీట్ను ఆవిష్కరణల అగ్రభాగంలో నిలిపింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ డాక్టర్ విజయ్ కరణ్ రెడ్డి పాలకొండ, డైరెక్టర్ ఆఫ్ ఆంకాలజీ సీనియర్ కన్సల్టెంట్ %–% రేడియేషన్ ఆంకాలజీ %–% అరీట్ హాస్పిటల్స్ అన్నారు. హెచ్ఆర్సి టెస్ట్ ప్రారంభం క్యాన్సర్‌పై మన దృష్టికోణాన్ని మార్చే కీలక ఘట్టం. ఒక ఆంకాలజిస్ట్‌గా, తొందరగా గుర్తించడం పేషెంట్ ప్రయాణాన్ని ఎంతగానో మార్చుతుందని నేను ప్రత్యక్షంగా చూశాను. హెచ్ఆర్సి టెస్ట్ వైద్యులు మరియు పేషెంట్స్ కు లక్షణాలు కనబడకముందే ఉపయోగపడే సమాచారాన్ని అందిస్తుంది. క్టర్ %–% ప్రివెంటివ్ హెల్త్ %–% అరీట్ హాస్పిటల్స్ తెలిపారు, “క్యాన్సర్ చికిత్స భవిష్యత్తు ఎర్లీ స్క్రీనింగ్లో కూడా ఉంది, కేవలం చికిత్సలో మాత్రమే కాదు. ఇది భారతదేశంలో నిరోధక వైద్యంలో ఒక కీలకమైన ముందడుగు. అమన్ గుర్వాడా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ స్ట్రాటజీ %ం% ఆపరేషన్స్ %–% ఎపిజెనరెస్ బయోటెక్ అన్నారు, “ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే క్రమంలో ఉండే హద్దులను అధిగమించడం ఎప్పటికీ మా లక్ష్యం. అరీట్ హాస్పిటల్స్‌తో భాగస్వామ్యం ద్వారా ఈ ప్రాణరక్షక సాంకేతికతను హైదరాబాద్ ప్రజలకు, లక్షణాలు కనబడకముందే, అత్యంత ప్రభావవంతమైన దశలో అందించగలుగుతున్నాం. టెస్ట్ వ్యక్తులకు నిర్ధారణకు ముందే అవసరమైన అవగాహనను ఇస్తుంది. క్యాన్సర్ ముప్పును అంత తొందరగా గుర్తించడం ద్వారా, మేము చివరి దశలో జరిగే చర్యల నుండి ముందస్తు రక్షణ వైపు మార్పు తీసుకొస్తున్నాం. ఇది భారతదేశంలో నిరోధక వైద్యంలో ఒక కీలకమైన ముందడుగు. అమన్ గుర్వాడా, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ %–% స్ట్రాటజీ %ం% ఆపరేషన్స్ %–% ఎపిజెనరెస్ బయోటెక్ అన్నారు, “ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించే క్రమంలో ఉండే హద్దులను అధిగమించడం ఎప్పటికీ మా లక్ష్యం. %ఎతీజ% టెస్ట్ అనేది జీనోమిక్స్ మరియు స్టెమ్ సెల్ బయాలజీ రంగాలలో అనేక సంవత్సరాల శాస్త్రీయ కృషి ఫలితం. భవిష్యత్తు అంతా ట్రాన్స్క్రిప్టోమిక్ పరీక్షలే. సాంకేతికతను హైదరాబాద్ ప్రజలకు, లక్షణాలు కనబడకముందే, అత్యంత ప్రభావవంతమైన దశలో అందించగలుగుతున్నాం.”




## బౌద్ధనగర్ దుర్గామాత ఆలయంలో కార్పొరేటర్ ప్రత్యేక పూజలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా బౌద్ధనగర్ డివిజన్ దుర్గామాత ఆలయంలో స్థానిక కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ అర్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి వాయనం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బౌద్ధనగర్ డివిజన్ కన్వీనర్ లడ్డు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి బౌద్ధనగర్ డివిజన్ కన్వీనర్‌గా యువ నాయకులు లడ్డును నియమించారు. గురువారం గణేష్ ఉత్సవ కమిటీ కార్యాలయం బెహతి భవన్‌లో జరిగిన సికింద్రాబాద్ అసెంబ్లీ ముఖ్య నాయకుల సమావేశంలో ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి రావి నూతల శశిధర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లడ్డు మాట్లాడుతూ.. మన సంస్కృతి, సాంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా పనిచేసి హిందుత్వ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని తెలియజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి తెలియజేశారు. తనకు బాధ్యత రావడానికి సహకరించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి అలె భాస్కర్, ఉత్సవ కమిటీ సికింద్రాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ భాస్కర్ గిరి, బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా ఉప అధ్యక్షులు రచమాల కృష్ణమూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, అల్లాడి గంగా యాదవ్, శ్రవణ్ ముదిరాజ్, సందీప్ కప్పేరా, మనోహర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు కాదు చేయాల్సింది హైదరాబాద్ అభివృద్ధి : కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావ్ సేవ్ హైద్రాబాద్ పేరుతో సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఉదయాన్నే జ్వరం తో బాధపడుతూ ఇంటివద్దనే ఉన్న బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ను జగద్గిరిగుట్ట ఎస్సై వినయ్ కుమార్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తో కలిసి అక్రమంగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ అక్రమ ఆగస్టులు కాదు చేయాల్సింది హైదరాబాద్ అభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్ నగరంలో సమస్యలు చెత్తకుప్పల్ల పేరుకు పోయాయని వాటిని పరిష్కరించే నాధుడే కాంగ్రెస్ ప్రభుత్వం లో కరువయ్యారని అన్నారు. వర్షాలు పడడంతో ఎక్కడికక్కడ రోడ్లన్నీ గుంతల మయమై చెరువులు కుంటల్లా రోడ్లన్నీ తలపిస్తున్న ఒక్క మంత్రిగాని, ఎమ్మెల్యేలు గాని పరిష్కరించే దిశగా ఆలోచించని చేతగాని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నరు. ఎలాంటి పెట్టుబడులు లేని పేరుకుపోయిన చెత్త నగరంగా రేవంత్ రెడ్డి సర్కార్ హైద్రాబాద్ నగరాన్ని తీర్చిదిద్దింది అన్నారు. రానున్న రోజుల్లో హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయకపోతే బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు నేతృత్వంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తావని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం అన్నారు.

# మేధో ఉత్సాహాన్ని నింపిన డిఆర్ఎస్ 2025 మూన్ సెషన్‌లు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మోడల్ యునైటెడ్ నేషన్స్ (మూన్) సెషన్‌లు విద్యార్థుల విమర్శనాత్మక ఆలోచన మరియు నాయకత్వం వంటి కీలక నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని కుతుబుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద గౌడ్ పేర్కొన్నారు. మూన్ సెషన్‌లు ఐక్యరాజ్యసమితిని అనుకరించే విద్యా సమావేశాలలో ప్రతియొక్క విద్యార్థి పాల్గొని తమ ప్రతిభ కనబరచాలని కోరారు. హైదరాబాద్, గుండ్ల పోచంపల్లి డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ క్యాంపస్ లో శుక్రవారం డిఆర్ఎస్ 2025 మూన్ సెషన్‌లను స్కూల్ డైరెక్టర్లు డాక్టర్ అంజనీ కుమార్ అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపాల్, ఐ. వేణుగోపాల్ లతోకలసి కె.పి. వివేకానంద గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మూన్ సెషన్‌లు విద్యార్థులకు భవిష్యత్తు లో ప్రపంచ దేశాలను పరిశోధించడానికి, ప్రపంచ సమస్యలను చర్చించడానికి మరియు అంతర్జాతీయ సమస్యలకు పరిష్కారాలను చర్చించడానికి వీలు కల్పిస్తాయన్నారు. విద్యార్థులు ప్రజా ప్రసంగం, పరిశోధన, రచన మరియు దౌత్యంతో కూడిన నిర్మాణాత్మక ఎజెండాను అనుసరించాలని అన్నారు. మూడు రోజుల మూన్ సెషన్‌లలో ప్రెస్ కార్ప్స్, ఇండియన్ ప్రీమియర్ లీగ్, ఎఫ్ఐఏ, యు.ఎన్.హెచ్.ఆర్.సి, డిఐఎస్ఈసి, యుఎన్ఈపి, డబ్ల్యూఈఎఫ్, ఏ.ఐ.పి.పి.ఏం, నిరంతర సంక్షోభ కమిటీ లతోపాటు ప్రత్యేకంగా నేతాజీ ఫైల్స్ సెషన్‌లను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సెషన్‌లలో విద్యార్థులు ఉత్సాహభరితమైన సంభాషణలు, అనర్గళమైన వాక్చాతుర్యం మరియు ప్రపంచ పౌరసత్వం యొక్క నీతి పట్ల అచంచలమైన నిబద్ధత ప్రదర్శించి తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూన్ అధ్యక్షురాలు ఎస్. మేరీ తనూజ, 2025 మూన్ సెషన్‌ల సెక్రటరీ జనరల్ అద్విక్ రెడ్డి మరియు వివిధ స్కూల్ ల నుండి విద్యార్థులు పాల్గొన్నారు.

# 24న రవీంద్రభారతిలో నృత్య నాటక సౌరభం



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 22 : తెలంగాణ సంగీత నాటక అకాడమి ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు రవీంద్రభారతిలో నృత్య నాటక సౌరభం నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు డాక్టర్ అలేఖ్య పుంజాల శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. నృత్యం నాటక కళల మాధుర్యాన్ని ప్రతిబింబించే ప్రత్యేక కార్యక్రమాని ఆమె అభివర్ణించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్, గోథె జెంత్రం డైరెక్టర్ అనితా దేశాయ్, ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలు జీవిత రాజశేఖర్ అతిధులుగా పాల్గొంటారని వివరించారు . భూమిక కళాకారులు స్వర్గీయ ఉదయభాను గరికపాటి అనువదించి రూపకల్పన చేసి దర్శకత్వం వహించిన చరణదాసు జానపద నాటక ప్రదర్శన ఏర్పాటు చేశామని తెలిపారు. వర్ణ ఆర్ట్స్ ప్రముఖ భరత నాట్యం గురువు డాక్టర్ స్మితా మాధవ్ బృందం "ఆత్మావత్ సర్వ భూతేషు" నృత్య రూపకం ప్రదర్శిస్తారని డాక్టర్ అలేఖ్య పుంజాల వివరించారు. కార్యక్రమానికి కళాప్రియులు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆమె కోరారు.

# జట్టు స్ఫూర్తి, స్నేహాలను పెంపొందించిన సెలెస్టియా

## గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌లో ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో గురు-శుక్రవారాలలో సెలెస్టియా-2025 పేరిట నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలు ఉత్సాహంగా ముగిశాయి. జట్టు స్ఫూర్తిని, శాశ్వత స్నేహాలను, నూతన విద్యార్థులలో బలమైన అనుబంధాన్ని పెంపొందించాయి. 2025-26 విద్యా సంవత్సరం లో బీటెక్ అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు మరపురాని ప్రారంభాన్నిచ్చాయి. కొత్త విద్యార్థులు తమ సహచరులతో బంధం ఏర్పరచుకోవడానికి, సీనియర్లతో ఆనందంగా సంభాషించడానికి ముందుకు రావడంతో ఈ వేడుక ఉత్సాహం, సంగీతం, నృత్యం, స్నేహంతో నిండిపోయింది. ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదర్శనల నుంచి సరదాగా సాగిన ఆటల వరకు, ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని సృష్టించింది.ఆకర్షణీయమైన ర్యాంప్ వాక్ లో పాల్గొన్నవారు విశ్వాసం, సమతుల్యత, శైలిని ప్రదర్శించి, ప్రేక్షకులను ఉర్రూతలూగించారు. శాస్త్రీయ, సినీ నృత్యాలు కేరింతలతో మార్మోగాయి. చిన్న స్కిట్లు నవ్వులు పూయించాయి. వాద్యపరికరాలు హోరెత్తించాయి. మొత్తంగా ఆయా విద్యార్థులలో నిబిడీకృతంగా ఉన్న సామర్థ్యం, నైపుణ్యాలను వెలికితీశాయి. మిస్టర్ అండ్ మిసెస్ ఫ్రెషర్ కిరీట ధారణతో ఈ కార్యక్రమం ముగిసింది. వీరిని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్యం-క్యాంపస్ లైఫ్ విభాగం డైరెక్టర్ అంబికా ఫిలిప్ సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొత్తగా చేరేవారు



తమను తాము వ్యక్తీకరించుకోవడానికి, గీతం కమ్యూనిటీలో సభ్యులు కావడం అంటే, ఇంట్లో ఉన్నట్టుగా భావించేలా ఒక శక్తివంతమైన వేదికను సృష్టించడంలో విద్యార్థి నిర్వాహకులు చేసిన కృషిని ప్రశంసించారు. కొత్త విద్యార్థులు తమ విద్యా ప్రయాణానికి నిజంగా చిరస్మరణీయమైన ప్రారంభాన్ని ఇచ్చినందుకు వారి సీనియర్లకు కృతజ్ఞతలు తెలపడంతో, ఈ రెండు రోజుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా ముగిశాయి.

# మల్టిపుల్ స్క్లెరోసిస్ బాధితుల కోసం 'వాక్ ఇన్ మై షూస్' క్యాంపెయిన్ ప్రారంభం

### - ఇది ఒక ప్రజారోగ్య అవగాహన కార్యక్రమం




హైదరాబాద్, మేజర్ న్యూస్: 'మల్టిపుల్ స్క్లెరోసిస్' ఇది ఒక తీవ్రమైన నరాల సంబంధ వ్యాధి. ఈ వ్యాధితో ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది జీవిస్తున్నారు. భారతదేశంలో రెండు లక్షల మంది ఈ వ్యాధితో బతుకుతున్నారు. ఈ వ్యాధి వారి కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. నడవడం, వంట చేయడం, స్నానం చేయడం, బిడ్డను ఎత్తుకోవడం వంటి సాధారణ పనులు చేయలేరు. రోజువారీ పనులు చేయడం కూడా కష్టంగా ఉంటుంది. ఈ మల్టిపుల్ స్క్లెరోసిస్ పై అవగాహన కార్యక్రమాన్ని రోష్ ఫార్మా ఇండియా, మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎంఎస్ఎస్ఐ)తో కలిసి 'వాక్ ఇన్ మై షూస్' ప్రారంభించింది. దీని లక్ష్యం ఈ ప్రాణాంతక నరాల సంబంధ వ్యాధితో బాధపడే వ్యక్తులు ఎదుర్కొనే కష్టాలను వెలుగులోకి తేవడం. వాక్ ఇన్ మై షూస్ జోన్లు సందర్శించి ఈ బాధితులుగా జీవించడం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా అనయభవించవచ్చు. న్యూఢిల్లీలోని సెలెక్ట్ సిటీ వాక్ మాల్ (హెచ్%ఐ%ఎం వింగ్, గ్రౌండ్ ఫ్లోర్), సాకేత్‌లో ఆగస్టు 22 నుంచి 24వ తేదీ వరకు, బెంగళూరులో బ్రూక్ ఫీల్డ్ ఎకోస్పేస్ పార్క్, బెల్లందూర్ (1సీ దగ్గర), ఆగస్టు 20 నుంచి 22వ తేదీ వరకు, ముంబైలో పోయినెక్స్ మార్కెట్ సిటి, కుర్లా (అట్రియమ్ 5, ఎల్జీ ఫ్లోర్), ఆగస్టు 22 నుండి 24వ తేదీ వరకు ఉంటుంది. ఈ సిమ్యులేషన్ జోన్లు సందర్శకులకు 'అనుభవం ద్వారా విద్య' అనే విధంగా మల్టిపుల్ స్క్లెరోసిస్ లో తరచూ కనిపించే నాలుగు ప్రధాన లక్షణాలు అనుభవించవచ్చు. సమతుల్యత కోల్పోవడం, కదలికల లోపం, చూపు మసకబారడం, స్పర్శ సున్నితత్వం తగ్గడం ఉంటాయి. అనుభవించేలా సెన్సరీ అనుభూతిని అందిస్తాయి. దీనివల్ల ఈ బాధితుల కష్టాలు స్పష్టంగా అవగతమవుతాయి. ఈ సందర్భంగా రోష్ ఫార్మా ఇండియా %ఐ% పొరుగు మార్కెట్ల మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రాజీ మెహ్వాన్ మాట్లాడుతూ రోష్‌లో మా లక్ష్యం కేవలం ఔషధాలకే పరిమితం కాదన్నారు. మల్టిపుల్ స్క్లెరోసిస్ వంటి దీర్ఘకాలికం, జీవనంపై ప్రభావం చూపే వ్యాధులను ఎలా గుర్తించాలి, ఎలా హ్యాండిల్ చేయాలి అనే దానిపై కొత్త దృక్పథాన్ని తీసుకురావడంపై కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సందర్భంగా మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా (ఎంఎస్ఎస్ఐ) ఢిల్లీ చైర్‌పర్సన్ బిపాషా గుప్తా మాట్లాడుతూ మల్టిపుల్ స్క్లెరోసిస్ అనేది యువతలో కనిపించే క్లిష్టమైన నరాల సంబంధ వ్యాధి అన్నారు. ఇది ఒక ప్రోగ్రెసివ్ వ్యాధిగా పరిగణించబడుతుందని చెప్పారు. ఎందుకంటే, దీని లక్షణాలు కాలక్రమేణా మరింత తీవ్రమై వికలాంగత్వానికి దారి తీస్తాయన్నారు. ఈ సందర్భంగా సర్ గంగా రామ్ హాస్పిటల్ న్యూరాలజీ వైస్ చైర్‌పర్సన్ డాక్టర్ అన్షు రోహత్గి మాట్లాడుతూ మల్టిపుల్ స్క్లెరోసిస్ ఇప్పటికీ సరిగా అర్థం చేసుకోని వ్యాధిగానే ఉందన్నారు. లక్షణాలు వ్యక్తికి వ్యక్తికి మారుతూ ఉండటం, స్పష్టత లేని రూపంలో కనిపించడం వల్ల తరచూ ఆలస్యంగా లేదా తప్పుగా నిర్ధారణ అవుతుందన్నారు. సరైన సమయంలో, కచ్చితమైన నిర్ధారణ చేయడం అత్యంత ముఖ్యమన్నారు. ఎందుకంటే, సరైన చికిత్సను ముందుగానే ప్రారంభించడం ద్వారా దీర్ఘకాలిక వికలాంగత్వాన్ని తగ్గించడం, నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు.

# మైండ్‌స్పేస్ సోషల్‌లో బోర్డ్ గేమర్స్ క్లబ్ మీట్‌అప్ ఆటల సందడి




హైదరాబాద్, మేజర్ న్యూస్ : మైండ్‌స్పేస్ సోషల్ లో రాబోయే ఆదివారం (24వ ఆగస్టు) బోర్డ్ గేమర్స్ క్లబ్ నిర్వహిస్తున్న ప్రత్యేక మీట్‌అప్ సందడిగా జరగనుంది. మధ్యాహ్నం 12 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమ లో 50కి పైగా బోర్డ్ గేమ్స్ ఆట కోసం సిద్ధంగా ఉంచబడ్డాయి. వీటిలో ఫన్ ఫుల్ పార్టీ గేమ్స్ నుండి లోతైన స్ట్రాటజీ గేమ్స్ వరకు ఉన్నాయి. ఈ సమావేశం ప్రధానంగా కమ్యూనిటీ ఫస్ట్ గ్యాదరింగ్గా రూపుదిద్దుకుంది. కొత్తవారైనా, అనుభవం ఉన్న ఆటగాళ్లైనా అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని బోర్డ్ గేమ్స్ ప్రపంచాన్ని అనుభవించవచ్చు. స్నేహపూర్వక పోటీ, నవ్వులు, కొత్త పరిచయాలు %-% అన్నింటినీ కలిపిన ఈ మీట్‌అప్ ప్రతి ఒక్కరికి కొత్త అనుభూతిని అందించనుంది. కార్యక్రమ వివరాలు:తేదీ: 24 ఆగస్టు 2025, ఆదివారం, సమయం: మధ్యాహ్నం 12 గంటల నుండి, ప్రాంగణం: మైండ్‌స్పేస్ %౹రాజ౹గూా%, హైదరాబాద్

# 25న రక్తదాన శిబిరం

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాజయోగిని దాది ప్రకాష్మణి సంస్మరణగా విశ్వ బంధుత్వ దినోత్సవం ఈ నెల 22 నుంచి 25 వరకు నాలుగు రోజులు నిర్వహిస్తున్నట్లు బ్రహ్మకుమారీస్ చిక్కడపల్లి శాఖ నిర్వాహకులు జయశ్రీ పత్రికా విలేకరులకు తెలిపారు దేశ వ్యాప్తంగా జాతీయ స్థాయిలో రక్త దాన శిబిరాలు వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తారు నేపాల్ లో కూడా నిర్వహిస్తున్నారని వివరించారు అదే క్రమంలో చిక్కడపల్లి శాఖ నిర్వాహణలో ఆర్టీసీ క్రాస్ రోడ్డు వద్దనున్న అరోరా డిగ్రీ పి జి కళాశాలలో బాగలింగంపల్లి లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కళాశాలలో 25 వ తేదీన రక్త దాన శిబిరాలు నిర్వహిస్తున్నారు ప్రతి మూడు సెకండ్ లకు ఒకరికి రక్తం అవసరం పడుతుంది అని వొక చుక్క రక్తం వొక ప్రాణాన్ని నిలుపుతుందని ఇటువంటి పవిత్ర కార్యక్రమం లో భాగస్వామి కావాలి అని ఆమె కోరారు

# రేవంత్ రెడ్డి పాలన..రజాకార్ల పాలనను తలపిస్తోంది : కిరణ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామ చంద్ర రావు ఇచ్చిన పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని భగ్నం చేసే చర్యలలో భాగంగా శుక్రవారం మల్కాజిగిరిలో పలు వురు బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేశారు. బీజేపీ ఓబీసీ మోర్చా మల్కా జిగిరి అసెంబ్లీ కన్వీనర్ జై శ్రీరామ్ కిరణ్ ను శుక్రవారం ఉదయం గుడికి వెళ్లిన సమయం లో నేరేడ్ మెట్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ, దేవా లయానికి వెళ్ళి, ప్రశాంతంగా దైవసన్నిధిలో ధ్యానం చేసుకుంటున్న తనను నేరేడ్ మెట్ పోలీసులు అరెస్ట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు సహాయంతో ముందుగా బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయించి 'చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని' భగ్నం చేయడానికి ప్రయత్నించడం సిగ్గు చేటని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, రజాకార్ల పాలనను తలపిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవాలయానికి వెళ్ళి న తనను అరెస్ట్ చేయడం అన్యాయమని, ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే గ్రేటర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేసి చూపించాలని 'కిరణ్' సవాల్ విసిరారు.

# కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి

## ఎంఎస్‌పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్, సంజీవపురం బస్తీలో వికలాంగులు మరియు చేయూత పెన్షన్ దారులతో సమావేశం నిర్వహించారు. ఎంఎస్‌పి జాతీయ నాయకులు సొట్ట నరేంద్రబాబు మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే చేయూత పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెంచకుండా మోసం చేసారని అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా పింఛన్ల పెంపుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయకున్నా.. ప్రతిపక్ష పార్టీలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయన్నారు. వికలాంగుల పించన్ రూ.6 వేలు, వృద్ధులు, వితంతు, ఒంటరి మహిళలతో పాటు చేయూత పింఛన్లన్నీ రూ.4 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 9న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన చేయూత పించనుదారుల మహాగర్జనకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దప్పుమల్లికార్జున్ మాదిగ, రుద్ర మాదిగ, తుమ్మల శివప్రసాద్, డప్పు మహేష్ మాదిగ, కొప్పుల సాయికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశ వ్యాప్తంగా భారీ విస్తరణలో భాగంగా 50వ షోరూమ్ ప్రారంభించిన ఒబెన్ ఎలక్ట్రిక్




హైదరాబాద్, మేజర్ న్యూడ్: ఆర్ & డి ఆధారిత స్వదేశీ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీ సంస్థ అయిన ఒబెన్ ఎలక్ట్రిక్, ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో తన 50వ షోరూమ్ మరియు సర్వీస్ సెంటర్ను ప్రారంభించడం ద్వారా గణనీయమైన మైలురాయిని సాధించింది. ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా 150 షోరూమ్లు మరియు సర్వీస్ సెంటర్లను దాటాలనే సంస్థ యొక్క ప్రతిష్టాత్మక దృష్టిని ఈ విస్తరణ నొక్కి చెబుతుంది. ఈ సంస్థ ఇటీవల విశాఖపట్నం మరియు గుంటూరు (ఆంధ్రప్రదేశ్), రాంచీ (జార?ండ్), జబల్పూర్ (మధ్యప్రదేశ్), అలీఘర్ మరియు ఉన్నావ్ (ఉత్తరప్రదేశ్) మరియు పాలక్కాడ్ (కేరళ)లలో 15 రాష్ట్రాలు మరియు 37 నగరాల్లో తన ఉనికిని బలోపేతం చేసుకుంది. ఆధునిక భారతీయ రైడర్ల కోసం రూపొందించిన ఒబెన్ ఎలక్ట్రిక్ యొక్క తదుపరి తరం కమ్యూటర్ మోటార్ సైకిల్ అయిన రోర్ ఈజెడ్ బలమైన మార్కెట్ డిమాండ్ కారణంగా ఈ వేగవంతమైన విస్తరణ ముందుకు సాగుతోంది. ఈ మైలురాయి గురించి మాట్లాడుతూ, ఒబెన్ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకురాలు మరియు %జజూ% శ్రీమతి మధుమితా అగ్రవాల్ మాట్లాడుతూ, "మా 50వ డీలర్షిప్ భారతదేశం అంతటా ఎలక్ట్రిక్ మొబిలిటీని అందుబాటులోకి తీసుకురావాలనే ఒబెన్ ఎలక్ట్రిక్ దృష్టి వైపు బలమైన అడుగు. ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛమైన చలనశీలతను పెంపొందించడంపై దృష్టి సారించి, మాకు ఒక ముఖ్యమైన మార్కెట్, మరియు మా కొత్త విశాఖపట్నం షోరూమ్ తో ఈ పురోగతికి తోడ్పడటం గర్వంగా ఉంది. అంతర్గత తయారీ, అధిక-పనితీరు ఉత్పత్తులు మరియు కస్టమర్ అనుభవంపై లోతైన దృష్టితో, భారతదేశంలో మరియు వెలుపల ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ యాజమాన్యం కోసం కొత్త బెంచ్‌మార్కర్‌లను ఏర్పాటు చేయడానికి మేము కట్టుబడి ఉన్నాము." అన్నారు. గణేష్ చతుర్థి పండుగ నెలను జరుపుకోవడానికి, ఒబెన్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిళ్లను కొనుగోలు చేసే వినియోగదారులకు ఖచ్చితంగా బంగారు నాణెం లభిస్తుంది, ఈ ఆఫర్ 15 సెప్టెంబర్ 2025 వరకు చెల్లుతుంది.

# ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిసిన హిందీ ప్రచార సభ ప్రతినిధుల బృందం

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హిందీ ప్రచార సభ హైదరాబాద్ జనరల్ సెక్రటరీ ఎస్.గైబువల్లి ఆధ్వర్యంలో ప్రతినిధుల బృందం కేంద్ర మంత్రులను కలిసి దక్షిణ భారతదేశంలో హిందీ భాషాభివృద్ధికి సహకరించాలంటూ విన్నవించారు. కేంద్ర హెరీం శాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్, కేంద్ర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర హెరీం శాఖ రాజ భాషా విభాగం సెక్రటరీ అన్షాలి ఆర్యలను పార్లమెంట్ భవనం, వారి వారి కార్యాలయాల్లో వేర్వేరుగా కలిసి పలు విషయాలను చర్చించారు . ఈ సందర్భంగా మంత్రులతో ఎస్. గైబువల్లి మాట్లాడుతూ.. దక్షిణ భారతదేశంలో హిందీ భాషా అభివృద్ధి జరగాలంటే పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు హిందీ భాషను నేర్చుకునే విధంగా పాఠశాలలు, కళాశాలలు,
యూనివర్శిటీలలో హిందీ ఉపాధ్యాయులను, అధ్యాపకులను, ప్రొఫెసర్ల నియామకాలను చేపట్టాలని తెలిపారు. అదే విధంగా హిందీ ప్రచార సభ స్థాపించి 90 సంవత్సరాలు అయిందని ఇప్పటి వరకు హిందీ ప్రచార సభ పరీక్షలలో దాదాపు 80 లక్షల మంది విద్యార్థులు పాల్గొని హిందీ భాషను నేర్చుకున్నారని వివరించారు.
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో వేల మంది హిందీ టీచర్లుగా శిక్షణ పొంది ప్రభుత్వ, ప్రైవేటు ఉపాధ్యాయులుగా, అధ్యాపకులుగా జీవనోపాధి పొందారని, హిందీ ప్రచారసభ హైదరాబాద్ ద్వారా
వెలువడి "వివరణ్ " పత్రిక రాబోయే నెలలో 50 సంవత్సరాలు పూర్తి కావొస్తోందని తెలిపారు. దీనికి కేంద్ర మంత్రులు



నిత్యానందరాయ్, రామ్మోహన్ నాయుడు, ధర్మేంద్ర ప్రధాన్ గారు హిందీ భాషేతర ప్రాంతాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హిందీ ప్రచార సభ హైదరాబాద్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు ప్రభుత్వం ద్వారా అందిస్తామని కేంద్ర మంత్రులు, రాజ భాషా అధికారులు హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రతినిధుల బృందంకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ ప్రచార సభ హైదరాబాద్ న్యాయ సలహాదారులు జె. వెంకట రామ్ నరసింహా రెడ్డి,రాజ బాషా విభాగం డిప్యూటీ డైరక్టర్ రఘువీర్ శర్మ, అసిస్టెంట్ డైరక్టర్ భావన సక్సేన, ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభప్రచార కార్యదర్శి కోనే శ్రీధర్, సభ్యులు రవిప్రసాద్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# కెపిహెచ్బిలో ఘనంగా చిరంజీవి జన్మదిన వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కష్టాన్ని నమ్ముకుని సంకల్పమే ఆయుధంగా లక్ష్యాన్ని చేరుకోవడం చిరంజీవి గారిని చూసే నేర్చుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.శుక్రవారం పద్మ విభూషణ్ కేంద్ర మాజీ మంత్రి మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కెపిహెచ్బి డివిజన్ రమ్య గ్రౌండ్ లోని ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు హాజరయ్యి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన సినిమాల ద్వారా వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచడమే కాకుండా సమాజానికి తన వంతుగా నేత్రదానం, రక్తదానం వంటి చారిటబుల్ ట్రస్ట్ లు ఏర్పాటు చేసి ఎంతోమందినీ ఆదుకుని నేటి యువతకు మార్గదర్శకులుగా చిరంజీవి నిలిచారని కొనియాడారు... ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మందలపు సాయిబాబా చౌదరి ,శ్యామల రాజు ,పాతూరి గోపి ,రాజేష్ రాయ్, భగవాన్, వలవల నాయుడు, మహిళా నాయకులు భవాని, చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నవజాత శిశువును అద్భుత ఫలితాలతో కాపాడిన అపోలో క్రేడల్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్

## - 27 వారాల శిశువుకు ప్రాణం పోసిన అపోలో క్రేడల్ వైద్యులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ : అత్యంత ముందస్తుగా జరిగిన ప్రసవం ఇది. ఆధునిక పరికరాలు, వైద్యుల నైపుణ్యం ఈ చికిత్సను విజయవంతం చేసింది. శిశువు వయస్సు కేవలం 27 వారాలు, బరువు 504 గ్రాముల మాత్రమే. ఇలాంటి క్లిష్టమైన చికిత్సను అపోలో క్రేడల్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ విజయవంతంగా నిర్వహించి శిశువును డిశ్చార్జ్ చేసారు . అధునాతన నియోనాటల్ కేర్ సామర్థ్యాలకు ఇది నిదర్శనం. అపోలో క్రేడల్ వైద్యుల అంకితభావానికి మచ్చుతునక. అపోలో క్రేడల్ జూబ్లీ హిల్స్ హాస్పిటల్‌లో అత్యవసర ఎల్ఎస్‌సీఎస్ (లోయర్ సెగ్మెంట్ సిజేరియన్ సెక్షన్) ద్వారా ఈ శిశువు పుట్టింది. గర్భంలో ఉన్నప్పుడే డాప్లర్ రీడింగ్స్‌లో తీవ్రమైన మార్పులు, రక్తప్రసరణలో రివర్స్ ఫ్లో కనిపించడం వల్ల ఈ శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. గర్భం నుంచి బయటకు వచ్చిన ఈ శిశువు జీవన ప్రయాణం ఎన్నో సవాళ్లతో నిండిపోయింది. బతికే అవకాశం చాలా తక్కువగానే ఉన్నా అద్భుతమైన ధైర్యాన్ని చూపించింది. వెంటిలేటర్‌పై ఉండటం నుంచి ఇన్ఫెక్షన్స్, జాండీస్ , అప్నియాను అధిగమించగలిగింది.
ఈ సందర్భంగా అపోలో క్రేడల్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్ డాక్టర్ కే రాజ సుబ్బా రెడ్డి మాట్లాడుతూ గర్భంలో ఉన్న పరిస్థితులు, బయట పరిస్థితులు వేరుగా ఉంటాయన్నారు. ఈ బిడ్డకు సాధ్యమైనంత వరకు మంచి ఆరంభం ఇవ్వాలని సంకల్పించామన్నారు. ' శిశువు ప్రయాణం చాలా క్లిష్టంగా ఉన్నప్పటికీ అంకితభావంతో పని చేసి ఎన్ఐసీయూ బృందం, ప్రసూతి నిపుణులు, మరియు ఇతర సిబంధుల సహకారంతో, శ్వాస సహాయం నుంచి ఆహార అవసరాలు, ప్రత్యేక వైద్యం వరకు ప్రతి కీలక దశను విజయవంతంగా ఎదుర్కొన్నాం. అనేక వైద్య విభాగాల నిపుణులు ఒకే లక్ష్యంతో కలిసి పని చేస్తే ఏదైనా సాధ్యమవుతుంది. అందుకు ఈ శిశువే ఒక ఉదాహరణగా నిలుస్తుందని' తెలిపారు.
ఈ సందర్భంగా అపోలో క్రేడల్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్సీనియర్ కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్, పీడియాట్రిషియన్ డాక్టర్ కృష్ణ స్వరూప్ రెడ్డి మాట్లాడుతూ నవజాత శిశువులను సంరక్షించడం అపోలో క్రేడల్ వైద్యుల ప్రత్యేక నైపుణ్యంగా మారిందని నిస్సంకోచంగా చెప్పవచ్చున్నారు. శిశువును రియల్-టైమ్ మానిటరింగ్ చేస్తూ, అత్యుత్తమ వైద్య ఫలితాలను సాధించామన్నారు. ప్రపంచ స్థాయి చికిత్స అందించామని తెలిపారు. ప్రతి వ్యక్తి ఎలా భిన్నంగా ఉంటారో? ప్రతి ప్రసవం కూడా భిన్నాంగానే ఉంటుందన్నారు. ప్రతి శిశువుకు బతికే అవకాశం ఇవ్వాలన్న విశ్వాసంతో ముందుకు వెళ్తున్నామన్నారు.
ఎన్ఐసీయూలో 61 రోజులు ఇంటెన్సివ్ కేర్ అనంతరం శిశువు 1.568 కిలోల బరువుతో పూర్తిగా నోటిద్వారా ఆహారం తీసుకునే స్థాయికి చేరుకుందన్నారు. అనంతరం డిశ్చార్జ్ అయిందన్నారు. ఈ ఫలితం కేవలం వైద్యపరమైన ఘనత మాత్రమే కాకుండా, అధిక ప్రమాద గర్భధారణలను ఎదుర్కొనే తల్లిదండ్రులకు ఒక ఆశాకిరణంగా నిలుస్తోందని చెప్పారు. ఈ ప్రయాణం ద్వారా అపోలో క్రేడల్ ఒక గొప్ప సానుకూల సందేశాన్ని పంపిందన్నారు. ప్రసవం ఎంత క్లిష్టంగా, సంక్లిష్టంగా కనిపించినా, ప్రతి శిశువుకు బతికే అవకాశం ఇవ్వడం ఎప్పుడూ విలువైనదేనన్నారు. ఎటువంటి పేషెంట్ కైనా చికిత్స లభిస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన విజయానికి ఎన్ఐసీయూ, ప్రసూతి మరియు గైనకాలజీ విభాగాలు అంకితభావంతో పని చేశాయి. ఎన్ఐసీయూ బృందంలో డాక్టర్ కృష్ణ స్వరూప్ రెడ్డి, డాక్టర్ రాజ సుబ్బారెడ్డి, డాక్టర్ పీ శివకుమార్ రెడ్డి ఉన్నారు. ప్రసూతి మరియు గైనకాలజీ బృందంలో డాక్టర్ వీమీ బింద్రా, డాక్టర్ అర్చనా రెడ్డి, డాక్టర్ శ్వేతా పని చేశారు.
అపోలో క్రేడల్ %డ% చిల్డ్రన్స్ హాస్పిటల్ గురించి
అపోలో హాస్పిటల్స్ గ్రూప్‌లో భాగమైన, అపోలో క్రేడల్ %డ% చిల్డ్రన్స్ హాస్పిటల్, భారతదేశంలోనే అతిపెద్ద సమగ్రమైన స్త్రీ మరియు చిల్డ్రన్స్ హాస్పిటల్. ప్రసూతి, నయోనటాలజీ, పీడియాట్రిక్స్, గైనకాలజీ మరియు ఫర్టిలిటీపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, అపోలో క్రేడల్ శ్రద్ధ మరియు నైపుణ్యంతో ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను అందించడానికి కట్టుబడి ఉంది. ప్రతి పేషెంట్కి ఆత్మీయతతో మరియు సాంకేతికంగా అభివృద్ధి చెందిన వాతావరణాన్ని అందించడానికి కృషి చేస్తుంది.



శ్రావణ మాసం ఆఖరి శుక్రవారాన్ని పురస్కరించుకొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి కి పసుపు కుంకుమ ఇచ్చిన ఖైరతాబాద్ యోజకవర్గం మహిళా కాంగ్రెస్ నాయకురాలు.
హైదరాబాద్, మేజర్ న్యూస్

# సేవ్ హైదరాబాద్ పేరుతో సెక్రటేరియట్ ముట్టడికి బీజేపీ యత్నం

## రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నుండి భారీగా తరలి వెళ్లిన బీజేపీ పార్టీ శ్రేణులు



మాదాపూర్,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ పరిధిలో సమస్యలను పరిష్కరించాలని 'సేవ్ హైదరాబాద్' పేరుతో.. శుక్రవారం గ్రేటర్ హైదరాబాద్ బీజేపీ శ్రేణులు తెలంగాణ సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు ఇవాళ తెల్లవారుజాము నుంచే నగరంలోని బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, కార్పొరేటర్లను గృహ నిర్బంధం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో శేరిలింగంపల్లి నియోజకవర్గం బీజేపీ శ్రేణులతో కలిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి రవికుమార్ యాదవ్ తరలివెళ్లిన ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలన అని మాయమాటలు చెప్పి మోసం చేస్తూ సెక్రటేరియట్ నలుమూలల పోలీసులు పహారా కాస్తూ , ఎక్కడికక్కడ అరెస్టుల పర్వం కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నియంతలా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు, జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర విఫలమైందని, మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉందన, అధికారులతో సమీక్ష చేసి ప్రజల గురించి ఆలోచన చేసిందే లేదన్నారు,ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే గత మూడు రోజుల రామంతపూర్ లో కరెంట్ షాక్ తగిలి 5 మంది, బండ్లగూడ లో ఇద్దరు చనిపోయేవారా అని ప్రశ్నించారు. జిహెచ్ఎంసి పరిధిలో వారి శాఖల పరిస్థితి అధ్వానంగా ఉందని విద్యుత్ శాఖ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది, కరెంట్ ఎప్పుడు వచ్చిద్దో, ఎప్పుడు పోయిద్దో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రాధాకృష్ణ యాదవ్, కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, కృష్ణంరాజు సీతారామరాజు,గోపాలరావు ,వంశీ రెడ్డి, నరేందర్ యాదవ్, జితేందర్, శివ సింగ్, లక్ష్మణ్, పట్టాభిరామ్, నవీన్ రెడ్డి ,రాము, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశం విజయవంతం చేయాలి

కూకట్ పల్లి మేజర్ న్యూస్,: కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పై ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పిలుపునిచ్చారు... ఈనెల 24వ తేదీన శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశానికి మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా వేదిక నరేన్ గార్డెన్ ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేరిలింగంపల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ,ముఖ్య నాయకులు కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విస్తృతస్థాయి సమావేశానికి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచ్చేస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఉదయం 10 గంటలకు నరేన్ గార్డెన్ కు హాజరయ్యి కార్యక్రమం జయప్రదం



చేయవలసిందిగా కోరారు.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంతో ప్రజలు విసిగెత్తిపోయారని.. అస్తవ్యస్త నిర్ణయాలతో ప్రజలు సతమతమైపోతున్నారని కెసిఆర్ పాలనే బాగుందన్న అభిప్రాయం ప్రజల్లో ఉందని అన్నారు..

# గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం : కార్పొరేటర్ శ్రవణ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గ్రేటర్ హైదరాబాద్ ను అభివృద్ధి చేయడంలోనూ, వివిధ డివిజన్ లలో పేరుకు పోయిన సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ విమర్శించారు. స్థానిక సమస్యల పరిష్కారానికి, నగరాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభు త్వం చిత్త శుద్ధితో పని చేయాలని ఆయన సూచించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవ్ హైదరాబాద్ చలో సెక్రటేరియట్ నిరసన కార్యక్రమానికి తరలి వెళ్లిన మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, జీహెచ్ఎంసీ, హైడ్రా, ట్రాన్స్ కో, వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్ విభాగాలలో అధికారుల నడు మ సమన్వయ లోపంతో సామాన్య ప్రజలు ఇక్కట్లు పడుతున్నారని వాపోయారు. వర్షం పడితే చాలు రోడ్డు చెరువుగా మారుతుంద ని, రోడ్లపై గుంతలు ప్రజలకు చుక్కలు చూపి స్తున్నాయన్నారు. రామంతాపూర్ లో విద్యు త్ ప్రమాదాలకు కారణమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశా రు. కొత్తగా భూగర్భ డ్రైనేజీల నిర్మాణం చేప ట్టడంలోనూ, రక్షిత మంచి నీరు అందించడం లోనూ వాటర్ వర్క్స్ ఘోరంగా విఫలమైం దని ఆయన విమర్శించారు. ఇకనైనా స్థానిక సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో వాటర్ బోర్డు, విద్యుత్ బోర్డు, జీహెచ్ఎంసీ కార్యాలయాలను ముట్ట డిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో బీజేపీ నాయకులు నందుయాదవ్, మురళీగౌడ్, నాని, చెన్నారెడ్డి, సంజీవ, శ్రీని వాస్, వివేక్, షాగంటి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

హయత్ నగర్, మేజర్ న్యూస్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎల్బీనగర్ అడిషనల్ డీసీపీ కోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం హయత్ నగర్ లోని ఎస్వీఎస్ కన్వెన్షన్ హాల్లో స్థానిక సీఐ నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో వివిధ మతాల వారికి, గణేష్ నవరా త్రుల నిర్వాహకులకు నవరాత్రుల నిర్వహణపై మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ ఇక్కడ ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకుండా ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. మతసామరస్యానికి ప్రత్యేకంగా ఈ పండుగ నిలవాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు వినాయక విగ్రహాల ఏర్పాటు మండపాల కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. మండపాల వద్ద కచ్చితంగా ప్రతి సమయంలో ఒక వాలంటీర్ని




ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పోలీసు సిబ్బంది క్రమం తప్పకుండా పెట్రోలింగ్ చేస్తారని, ఎక్కడైనా ఏదైనా అవాంఛనీయ ఘటనలు చోటు చూసుకుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో హయత్నగర్ డిఐ సతీష్, ఎస్సైలు నరసింహ, లక్ష్మీనారాయణ, వెంకట్ రెడ్డి, రాజేష్, అరుణ్, పోలీస్ ఇబ్బంది, ఉత్సవ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నిందితుల అరెస్ట్




హయత్ నగర్, మేజర్ న్యూస్: పెట్టుబడిలో పేరుతో ప్రజలను నమ్మబలికి డబ్బులుగా చేసిన ఇద్దరు నిందితులను నా వైపు పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం నాగోల్ సిఐ మొహమ్మద్ మక్బూల్ జానీ ఎల్బీనగర్ ప్రకారం.. చిత్తూరు జిల్లా వేంకటగిరి కోటకు చెందిన ఖాన్ రియాజ్ మణికొండ లో ఉంటూ టీవీ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. చిక్కడపల్లికి చెందిన సురేష్ తో కలిసి 2024లో నాగోల్ చౌరస్తా వద్ద "మామ మెటల్స్" పేరుతో కంపెనీని స్థాపించారు. లక్ష రూపాయలు పెట్టుబడి పెడితే రోజుకు రూ.2,000 లాభం ఇస్తాం. 100 రోజుల్లో డబ్బు రెట్టింపు అవుతుంది. దుబాయ్ నుంచి బంగారం తెప్పించి తక్కువ ధరలో ఇస్తామంటూ ఆకర్షణీయమైన వాగ్దానాలతో అనేక మందిని నమ్మబలికారు. ఇటీవలి కాలంలో నిందితులు కనిపించకపోవడంతో మోసపోయిన బాధితులు నాగోల్ పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదుల ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులను పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ప్రజల నుండి దాదాపు కోటి రూపాయలు పెట్టుబడిగా వసూలు చేసినట్లు దర్యాప్తులో బయటపడింది. అనంతరం నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయమూర్తి వారిని రిమాండ్‌కు తరలించినట్లుగా తెలిపారు.

## ఘనంగా ఎంజీకె నయూమ్ ఖాన్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత ఎంజీకె నయూమ్ ఖాన్ శుక్రవారం తన జన్మదిన వేడుకను ఘనంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా ఆయన మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ల సమక్షంలో తన పుట్టిన రోజు వేడుకను ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీల నాయకులు నయూమ్ ఖాన్ కు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా మౌలాలి రైల్వే బ్రిడ్జి సమీపంలో ని మదర్సా వద్ద స్థానిక ముస్లిం యువకు లు ఆయన చేత కేక్ కట్ చేయించి తినిపించారు. జన్మదిన్ ముబారక్ తెలియజేశారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి, మౌలాలికి చెందిన ముస్లింలు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

సూర్య
www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషన్ సెక్షన్‌లో
పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# బరువు తగ్గే సర్జరీ కోసం కిమ్స్ ఆస్పత్రికి వచ్చిన బ్రిటిష్ మహిళ

- శస్త్రచికిత్స చేసిన మెటబాలిక్, బేరియాట్రిక్ సర్జరీ విభాగం క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కేశవరెడ్డి మన్నూర్
- లండన్‌లో మూడు దశాబ్దాలకు పైగా అనుభవం,
- మాతృభూమిపై మమకారంతో తిరిగి రాక




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎక్కడో లండన్‌లో ఉంటూ బ్లాక్ టాక్సీ డ్రైవర్‌గా పనిచేసుకుంటున్న ఓ బ్రిటిష్ మహిళ.. బరువు తగ్గాలన్న ఉద్దేశంతో భారతీయ డాక్టర్‌ను వెతుక్కుంటూ హైదరాబాద్ వచ్చి ఇక్కడ బేరియాట్రిక్ శస్త్రచికిత్స చేయించుకున్నారు. 102 కిలోల నుంచి శస్త్రచికిత్స అనంతరం 70 కిలోలకు వచ్చారు. ఇందుకు సంబంధించిన వివరాలను గచ్చిబౌలి కిమ్స్ ఆస్పత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో..ఆస్పత్రి మెటబాలిక్, బేరియాట్రిక్ సర్జరీ విభాగం క్లినికల్ డైరెక్టర్ డాక్టర్ కేశవరెడ్డి మన్నూర్ తెలిపారు. “అలెగ్జాండ్రియా ఫాక్స్ అనే 59 ఏళ్ల మహిళ భర్త జేన్ ఫాక్స్‌కు 2023లో లండన్‌లో ఉండగా బేరియాట్రిక్ శస్త్రచికిత్స చేశాను. ఆయన 64 కిలోల బరువు తగ్గారు. ఫలితంగా కీళ్ల నొప్పులు తగ్గిపోయాయి, మధుమేహం, రక్తపోటు కూడా అదుపులోకి వచ్చాయి.ఆ ఫలితంతో ఆయన చాలా సంతోషించారు. దాంతో 102 కిలోల బరువు ఉన్న అలెగ్జాండ్రియా తాను కూడా బరువు తగ్గాలని నిర్ణయించుకుని, అందుకు భారతీయ వైద్యుడైన డాక్టర్ కేశవరెడ్డి దగ్గరకే వెళ్లాలని వెతుక్కుంటూ హైదరాబాద్ వచ్చారు. ఆమెకు ఊబకాయంతో పాటు అధిక రక్తపోటు, కిడ్నీ వైఫల్యం, థైరాయిడ్ లాంటి సమస్యలున్నాయి. దాంతో తన భర్తతో కలిసి హైదరాబాద్ వచ్చేశారు. ఆమెకు స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ అనే శస్త్రచికిత్స చేశాం. ముందుగా మత్తుమందుకు సంబంధించిన పరీక్షలు చేశాం. ఎలాంటి సమస్యలు లేకపోవడంతో శస్త్రచికిత్స చేసి, ఉదరభాగంలో 2/3 వంతు తొలగించాం. దాంతో కడుపు చిన్నగా అయిపోయింది. దీనివల్ల ఆమె మధుమేహం, రక్తపోటు అదుపులోకి వచ్చాయి. దాంతోపాటు కిడ్నీ వైఫల్యం కూడా తగ్గింది. ఆమెకు చాలా సానుకూల దృక్పథం ఉండడంతో 24 గంటల్లోనే కోలుకున్నారు. దాంతో శస్త్రచికిత్స అయిన మర్నాడే ఆస్పత్రి నుంచి డిశ్చార్జి చేశాం. రెండురోజుల్లోనే తన హొటల్ గదిలో ఆమె అటూ ఇటూ హాయిగా తిరిగేస్తున్నారు. త్వరగా కోలుకుని తన పనులు తాను చేసుకుంటున్నందుకు ఆమె చాలా సంతోషంగా ఉన్నారు. మూడు రోజుల్లో తిరిగి ఇంగ్లండ్ వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అలెగ్జాండ్రియా ఇంగ్లండ్‌లో బ్లాక్ టాక్సీ డ్రైవర్‌గా పనిచేస్తుంటారు. అది అక్కడ చాలా గౌరవప్రదమైన, కష్టమైన వృత్తి. దానికి ముందుగా మూడేళ్ల శిక్షణ తీసుకోవాలి. లండన్ నగరంలోని ప్రతి వీధి బాగా తెలిసి ఉండాలి. ఈ టాక్సీలను అక్కడ చాలా గౌరవనీయంగా చూస్తారు. ఇంత గౌరవప్రదమైన పని చేసేటప్పుడు తనకు ఆరోగ్య సమస్యలు ఉండకూడదని భావించడం వల్లే అలెగ్జాండ్రియా ఇక్కడివరకు వచ్చి శస్త్రచికిత్స చేయించుకున్నారు. స్లీవ్ గ్యాస్ట్రెక్టమీ అనేది చాలా సులభమైన శస్త్రచికిత్స. ఇందులో సరికొత్త పరిశోధనలు కూడా చేసి ఉదరభాగం మళ్లీ వ్యాకోచించకుండా ఉండేలా చేస్తున్నాం. దీనివల్ల దీర్ఘకాలం పాటు కూడా మంచి ఫలితాలు ఉంటాయి. ఈ శస్త్రచికిత్స తర్వాత మధుమేహం, రక్తపోటు, నిద్రలేమి లాంటి చాలా సమస్యలు తగ్గిపోతాయి. జీవన ప్రమాణం కూడా మరో పదేళ్లు పెరుగుతుంది. ఇది చాలా సురక్షితమైన శస్త్రచికిత్స. బరువు తగ్గడానికి మందులు వాడడం కంటే ఇది చేయించుకోవడం చాలా మంచిది” అని డాక్టర్ కేశవరెడ్డి వివరించారు. డాక్టర్ కేశవరెడ్డి గురించి : డాక్టర్ కేశవరెడ్డి మన్నూర్ 45 సంవత్సరాలుగా లండన్‌లో లబ్ధప్రతిష్ఠులైన సర్జన్‌గా సేవలందిస్తున్నారు. ఆయనకు బేరియాట్రిక్ సర్జరీలలో 28 ఏళ్ల అనుభవం ఉంది. లండన్‌లో 1990లో మొట్టమొదటి లాప్రోస్కొపిక్ సర్జరీ ఈయనే చేశారు. తర్వాత 1998లో మొట్టమొదటి బేరియాట్రిక్ సర్జరీ కూడా చేసింది డాక్టర్ కేశవరెడ్డే. లండన్‌లో అతిపెద్ద బేరియాట్రిక్ ఆస్పత్రిని ఏర్పాటుచేశారు. అత్యంత సంక్లిష్టమైన కేసులు, ఇతర వైద్యులు తీసుకోవడానికి నిరాకరించే కేసులను కూడా ఈయన విజయవంతంగా చేసిన సందర్భాలు చాలా ఉన్నాయి. అందుకే ఈయన కోసం అమెరికా, ఆస్ట్రేలియా, గల్ఫ్ దేశాలు, ఇండియా, యూరప్ ఇలా పలు ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. నాలుగు దశాబ్దాలకు పైగా విదేశాలలో సేవలు అందించిన తర్వాత.. మాతృభూమిపై మమకారంతో హైదరాబాద్ వచ్చేయాలని భావించారు. కిమ్స్ ఆస్పత్రిలో మెటబాలిక్, బేరియాట్రిక్ సర్జరీ విభాగం క్లినికల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. దీన్ని దేశంలోనే అతిపెద్ద ఆస్పత్రులలో ఒకటిగా తీర్చిదిద్దాలనుకుంటున్నారు.

# కూకట్‌పల్లి సర్వేనెంబర్1007 లోని భూములను కొనొద్దు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కూకట్ పల్లి సర్వేనెంబర్1007 భూలావాదేవీల పై అప్రమత్తంగా ఉండాలని జిపిఏ హక్కుదారుడు హబీబ్ మమ్మద్ ప్రజలను కోరారు. ఈ మేరకు బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లొ ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయవాదులు బహదూర్ సయ్యద్, నాజర్ అలీ ఖాన్, అసద్ జుబేరి, సుప్రీంకోర్టు అడ్వకేట్ సయ్యద్ హుస్సేన్, రజ్వి,సయ్యద్ రష్ది తొ కలిసి ఆయన మాట్లాడుతూ.... సర్వే నంబర్ 1007లో ఉన్న 300 ఎకరాల భూమిలో 117 ఎకరాల సంబంధించిన భూమిపై సుప్రీంకోర్టు స్టే విధించడం జరిగిందని తెలిపారు ఈ వివాదం కోర్టులో ఉన్నప్పటికీ కొంతమంది ఫేక్ డాక్యుమెంట్ లు సృష్టించి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారని అటువంటి వారి బారిన పడకుండా నష్టపోవద్దని క్రయవిక్రయదారుల కు విజ్ఞప్తి చేశారు. ఈ భూమి మొత్తం 1500 ఎకరాలు కాదా ఇందులో 1100 ఎకరాలు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన భూమి ప్రైమ్ ప్రాపర్టీ క్లెయిమ్ చేస్తుందన్నారు. జ్యోతి ప్రకాష్ నాయుడు పిల్లి బాలయ్యలు తప్పుడు పత్రాలతో క్లెయిమ్ చేయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. మిగిలిన 117 ఎకరాల భూమికి జిపిఏ దారుడైన హబీబ్ మొహమ్మద్ , జ్యోతి ప్రకాష్ నాయుడు పిల్లి బాలయ్య



వాది ప్రతివాదుల మధ్య సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం జరిగిందన్నారు. పిల్లి బాలయ్య ఫిజాలా హుస్సేన్ నుండి కొనుగోలు చేసిన ఒప్పందం నిరాధారమైందని రికార్డుల ద్వారా తేల్చడం జరిగింది న్నారు. ఆస్తి కోసం ఇరువు వర్గాలు ప్రతికూల హక్కులు క్లైమ్ చేసుకుంటుండడంతో సుప్రీం కోర్టు స్టే విధించింది అన్నారు భూమిహక్కుదారులను కోర్టు నిర్ధారణ చేసి తీర్పువెల్లడించేంతవరకు క్రయవిక్రయాలు జరగకుండాప్రభుత్వం చర్య తీసుకోవాలని కోరారు. అసలైన హక్కుదారులమైన తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



ఉప్పల్, మేజర్ న్యూస్ : Dr BR Ambedkar సచివాలయంలో రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసి ఉప్పల్ లో వరంగల్ జాతీయ రహదారిపై సాగుతున్న పనులు గురించి చర్చించడం జరిగింది.ఏకకాలంలో ఎలివేటెడ్ కారిడార్, రహదారి పనులు ప్రారంభమయ్యాయి. కారిడార్, రహదారి విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించడంతో పాటు వెంటనే కారిడార్, రహదారి పనులను చేపట్టాలని మొదట పనులు మొదలు పెట్టాలని జీహెచ్ఎంసీ చేయగా తాజాగా GHMC కాకుండా ఆర్ అండ్ బీ శాఖల అధికారులకు ఆదేశించడంతో పనులు జరుగుతున్నాయి అని ఆయన అన్నారు. ఉప్పల్-నారపల్లి వరకు ఎలివేటెడ్ కారిడార్ పనులను చేపట్టి ఏడేళ్లు దాటింది. సగం కూడా పనులు కాలేదు. మరోవైపు కింద రహదారి ఇటీవల కురుస్తున్న వర్షాలతో గుంతలు పడి అధ్వానంగా మారింది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ రెండు రకాల పనులను సమన్వయంతో సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని ఆర్ అండ్ బీ ఆదేశించడంతో పనులు చకచక సాగుతున్నాయి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, BRS పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగించాలి

## అధికారులకు పులిపాటి రాజేశ్ కుమార్ వినతి

చార్మినార్, మేజర్ న్యూస్: బహదూర్పురా నియోజకవర్గం లోని కిషన్ బాగ్ డివిజన్లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ( తెలుగు %ఆ% ఉర్దూ మీడియం ) ప్రహరీకి ఆనుకొని విద్యుత్ శాఖ వారు నిర్మిస్తున్న ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ ని నిలిపివేయాలని చార్మినార్ జోన్ డి ఈ కి కాంగ్రెస్ పార్టీ నేత పులిపాటి రాజేశ్ కుమార్ కోరారు. ఈ మేరకు శుక్రవారం నాడు డీఈ ని కలిసి ఓ వినతిపత్రం ఇచ్చారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యురాలి విఎప్తి మేరుకు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులైన శ్రీ వచన్ ను కూడ వినతి పత్రం అందజేశారు. శ్రీ వచ్చాను తక్షణమే స్పందిస్తూ కిషన్ బాగ్ ఏ.ఈ తో ఫోన్లో మాట్లాడుతూ చిన్న పిల్లల ప్రాణాలకు హాని కలిగేవిధంగా ఉన్న ఈ ప్రక్రియ ని నిలిపివేయాలని ఆదేశించారని, అలాగే హైదరాబాద్ జిల్లా కలెక్టర్, హైదరాబాద్ జిల్లా విద్య అధికారికి దీని పైన విచారణ చేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని కోరినట్లు పులిపాటి రాజేశ్ కుమార్ తెలిపారు.

# సత్యాగ్రహ దీక్షను సక్సెస్ చేద్దాము

ఇందిరా పార్క్‌కు బిసిలు కదం తొక్కాలి

ఆగష్టు 25న ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌కు గ్రామ గ్రామాన బిసిల దండు కదలాలి

బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆగష్టు 25వ తేదీన హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాదనే లక్ష్యంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య చేపడుతున్న సత్యాగ్రహ దీక్షను జయప్రదం చేయాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. బిసిల హక్కుల సాధన కోసం జరుగుతున్న ఈ దీక్ష కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామాల నుంచి బిసిలు దండు కదిలి ఇందిరా పార్క్ ధర్నా చౌక్ కు తరలి రావాలని కోరారు. సత్యాగ్రహ దీక్షను బిసి ప్రజానీకం విజయవంతం చేయాలని అజయ్ కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# ఏసీబీ వలలో వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్

- రిజిస్ట్రేషన్ కు రూ, 70 వేలు డిమాండ్
- పట్టుపడిన సబ్ రిజిస్టర్ రాజేశ్



హయత్ నగర్, మేజర్ న్యూస్: వనస్థలిపురంలోని సబ్ రిజిస్టర్ ఆఫీసులో అవినీతిపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు రావడంతో శుక్రవారం దాడులు నిర్వహించారు. స్థల రిజిస్ట్రేషన్ కోసం రిజిస్ట్రార్ డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో వనస్థలిపురం సబ్ రిజిస్టర్ ఆఫీసులో సోదాలు చేశారు. వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ రాజేశ్ ను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. తుర్కయంజాల్ లోని ఒక 200గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ రాజేశ్ రూ.లక్ష డిమాండ్ చేశారు. బాధితుడు అంత ఇవ్వలేనని రూ.70 వేలు ఇస్తానని ఒప్పుకుని, ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు దాడి రూ. 70 వేలు లంచం తీసుకుంటుండగా, రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. రాజేశ్ తోపాటు టైపిస్ట్ గా పని చేస్తున్న రమేశ్ ను సైతం అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు.

# ఈస్ట్ జోన్ డి.సి.పి.గీ. డా. బాలస్వామిని సత్కరించిన జైన్ మైనార్టీ కౌన్సిల్ కార్యదర్శి రిధేష్ జాగిర్దార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కింగ్‌కోఠిలోని ఈడెన్ గార్డెన్‌లో జరిగిన గణేష్ ఉత్సవాల సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఈస్ట్ జోన్ డి.సి.పి. డా. బాలస్వామిని,జైన్ మైనార్టీ కౌన్సిల్ కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకుడు రిధేష్ జాగిర్దార్ మర్యాద పూర్వకంగాకల్సి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ అదనపు డి.సి.పి. నర్సయ్య,జైన్ సేవా సంఘ్ ప్రచార సంచాలకులు ప్రవీణ్ పాండ్య జైన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐసీఎన్ ఆధ్వర్యంలో ఈనెల 23, 24 తేదీలలో అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు

## - 'డెక్కన్ అప్‌రైజింగ్ 2025' కు హైదరాబాద్ ఆతిథ్యం




హైదరాబాద్, ఆగస్టు 22, 2025: అతిపెద్ద సహజ శరీర దారుఢ్య పోటీలు ఈనెల 23, 24వ తేదీలలో నిర్వహించనున్నట్లు ఐసీఎన్ ఇండియా, ఐసీఎన్ యూఏఈ అధ్యక్షుడు, డెక్కన్ అప్రైజింగ్ 2025 నిర్వాహకులు జే ఆచార్య తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు శంషాబాద్‌లోని ఎస్ఆర్ క్లాసిక్ కన్వెన్షన్ సెంటర్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఈవెంట్ ఇదే కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో నాలుగు వందల మందికి పైగా అథ్లెట్లు దేశ, విదేశాల నుంచి హాజరు కానున్నారని చెప్పారు. ఈ రెండు రోజుల యాక్షన్ ప్యాక్ ఈవెంట్‌కు వెల్‌వర్స్‌డ్ ప్రెజెంటింగ్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తోందని తెలిపారు. ఈ ఈవెంట్‌కు ప్రత్యేక ఆకర్షణగా నేచరల్ ఫిట్‌నెస్‌కు మద్దతు ఇస్తూ టాలీవుడ్ హీరో అల్లు శిరీష్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారన్నారు. వివిధ వయసు విభాగాలు, కేటగిరీలలో.. బాడీబిల్డింగ్, ఫిట్‌ఫ్యాషన్, ఫిట్‌నెస్ మోడలింగ్, ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్‌లలో పోటీలు కలవన్నారు. ఐసీఎన్ అంటే 'ఐ కంపీట్ నేచరల్లీ' ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సహజ ఫిట్‌నెస్, సహజ ఫిట్‌ఫ్యాషన్, సహజ బాడీ బిల్డింగ్ వేదిక అన్నారు. క్రీడాకారుల సమాజాన్ని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తూ.. మనిషి సామర్థ్యాన్ని గరిష్టంగా వినియోగించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. మాకు ప్రత్యేకత ఇచ్చే అంశం మా డ్రగ్ టెస్టింగ్ విధానం అన్నారు. పాలీగ్రాఫ్ టెస్టింగ్, వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ ప్రోటోకాల్ ప్రకారం టెస్టులు నిర్వహిస్తామని చెప్పారు. మూత్ర నమూనాలు సేకరించి అమెరికాకు పంపిస్తామన్నారు. సహజ ఫిట్‌నెస్, సహజ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. భారతదేశాన్ని 'మక్కా ఆఫ్ నేచరల్ ఫిట్‌నెస్'గా నిలబెట్టడమే మా లక్ష్యమన్నారు. హైదరాబాద్‌కు ప్రపంచ ప్రమాణాలతో మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్ పోటీలను తీసుకు వస్తున్నామని చెప్పారు. అథ్లెట్లకు అంకితభావం, అభిరుచిని ప్రదర్శించడానికి అవకాశం కల్పిస్తూ.. కొత్త తరాన్ని ప్రేరేపించనున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో సహజ ఫిట్‌నెస్, ఫిట్‌ఫ్యాషన్, బాడీ బిల్డింగ్‌లో అద్భుతమైన ప్రతిభ ఉందన్నారు. ఈసారి 400 మందికి పైగా వ్యక్తిగత అథ్లెట్లు పోటీపడుతున్నారని చెప్పారు. 950 పైగా ఎంట్రీలు వచ్చాయన్నారు. దీంతో 'డెక్కన్ అప్రైజింగ్ 2025' మా ఫెడరేషన్‌లో ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా నిర్వహించిన 70 కి పైగా ఈవెంట్లలోనే అతి పెద్దదిగా నిలవనుందన్నారు. ఇది సహజంగా డ్రగ్-ఫ్రీగా ఎలాంటి మందులు వాడకుండా నిర్వహించబడటం చాలా ముఖ్యమైన విషయం అన్నారు. భారత ప్రజలు ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉండటానికి, డ్రగ్-ఫ్రీ క్రీడలను ప్రోత్సహించడానికి ఇది అత్యవసరమన్నారు. ఇది అంతర్జాతీయ స్థాయి పోటీ కావడంతో త్వరలో భారత ప్రతిభను బాలీ, దుబాయ్, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్, యూరప్ మొత్తం, ఫ్రాన్స్, ఇటలీ, బెల్జియం వంటి దేశాలకు తీసుకెళ్తామన్నారు. విభిన్న కేటగిరీ పోటీలలో మెన్ ఫిజిక్, క్లాసిక్ ఫిజిక్, బాడీబిల్డింగ్, మహిళల కోసం బికినీ, ఫిగర్, ఫిట్‌నెస్ మోడల్, స్పోర్ట్స్ మోడల్ వంటి విభాగాలు ఉన్నాయన్నారు. వీటికి తోడు ట్రాన్స్‌ఫార్మేషన్ చాలెంజ్, ఫిట్‌ఫ్యాషన్ వంటి ప్రజాదరణ పొందిన విభాగాల్లోనూ ఫిట్‌నెస్, గ్లామర్ కలయికతో పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ వేదికపై ఐసీఎన్ ప్రోస్, అంతర్జాతీయ ఛాంపియన్లు, ఫిట్‌నెస్ ఐకాన్లు, లైఫ్‌స్టైల్ ఇన్‌ఫ్లూయెన్సర్లు, స్టార్ అథ్లెట్లతో పాటు అభ్యాసక అథ్లెట్లు కూడా గ్లోబల్ స్థాయిలో తమ ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఐసీఎన్ సర్టిఫైడ్ అంతర్జాతీయ జడ్జీలు కఠినమైన యాంటీ-డోపింగ్ ప్రోటోకాళ్ళు అమలు చేయనున్నారని తెలిపారు. ఈ ఈవెంట్‌ను అత్యాధునిక ఎల్ఈడీ స్టేజ్ ప్రొడక్షన్ ద్వారా గ్లోబల్ స్థాయిలోని నేచరల్ ఫిట్‌నెస్ అభిమానులకు ప్రదర్శించనున్నామని తెలిపారు. ఇది అథ్లెట్లకు, ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని అందిస్తుందన్నారు. మూడు రోజుల ఈ ఈవెంట్‌లో 22వ తేదీన 400 మందికి పైగా అథ్లెట్ల రిజిస్ట్రేషన్, మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరుగుతుందన్నారు. 23, 24 తేదీల్లో ప్రధాన పోటీలు జరుగుతాయని తెలిపారు. వివిధ విభాగాలలో గెలుపొందిన వారిని సత్కరించనున్నామని తెలిపారు. ఈ పోటీలకు ఐసీఎన్ ఇండియా ఛానెల్స్ ద్వారా రిజిస్టర్ చేసిన నేచరల్ అథ్లెట్లకే అనుమతి ఉందన్నారు. అర్హత పొందడానికి అథ్లెట్లు ఐసీఎన్ యాంటీ-డోపింగ్ నిబంధనలు పాటించాలన్నారు. ఇందులో వేసే ఆఫ్-సీజన్ టెస్టులు, ఇన్-సీజన్ ఈవెంట్ టెస్టింగ్ తప్పనిసరిగా ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఐసీఎన్ ఇండియా హెడ్ కోచ్ జోయ్ కాంట్లిన్ మాట్లాడుతూ భారతదేశంలో సహజ ఫిట్‌నెస్, సహజ ఫిట్‌ఫ్యాషన్, సహజ బాడీ బిల్డింగ్ పోటీలు గత కొన్నేళ్లుగా విపరీతంగా జరుగుతున్నాయన్నారు. ఈ రంగంలో 12 ఏళ్ల అనుభవంతో, పలు దేశాల్లో, పలు ఫెడరేషన్లలో జడ్జ్‌గా పని చేసిన అనుభవంతో ధైర్యంగా చెప్పేది ఒక్కటే.. ఐసీఎన్ ఇండియా కేవలం బాడీ బిల్డింగ్ షో మాత్రమే కాదని, ఇది ఒక మెగా షో అని చెప్పారు. డెక్కన్ అప్రైజింగ్ 2025 రెండు రోజుల కార్యక్రమం నిజంగా ఊపిరి ఆడనివ్వని అద్భుత ప్రదర్శనగా నిలుస్తుందని తెలిపారు. ఈ రోజుల్లో పిల్లలు డిజిటల్ గాడ్జెట్లకు, ఫోన్లకు, ఐపాడ్లకు బానిసలు అవుతున్నారన్నారు. దీంతో చిన్న వయసులోనే ఊబకాయం, టైప్ 2 డయాబెటీస్ కు గురవుతున్నారని చెప్పారు. ఇలాంటి వేదిక వాళ్లకు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించే అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా వెల్‌వర్స్‌డ్ సహ వ్యవస్థాపకుడు ఆదిత్య మాట్లాడుతూ ఒక స్పోర్ట్స్ న్యూట్రిషన్ బ్రాండ్‌గా భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్‌కి ఒక సమగ్ర ఎకోసిస్టమ్‌ను నిర్మించడానికి ఐసీఎన్‌తో భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు. డెక్కన్ అప్రైజింగ్ 2025కు మేమే టైటిల్ స్పాన్సర్లు అన్నారు. ఐసీఎన్ పోటీలలో పాల్గొనే అథ్లెట్ల సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతోందన్నారు. మా లక్ష్యం భారతదేశంలో సహజ బాడీ బిల్డింగ్‌ను సమగ్రంగా ప్రోత్సహించడం, ఈ రంగంలో దేశం గ్లోబల్ స్థాయిలో గుర్తింపు పొందేలా చేయడమన్నారు.

**ఐసీఎన్ గురించి...** ఐసీఎన్ (ఐ కాంపిట్ నేచరల్)ను 1991లో ఆస్ట్రేలియాలో వేన్ మెక్‌డొనాల్డ్ స్థాపించారు. మాదకద్రవ్య రహిత ఫిట్‌నెస్, బాడీబిల్డింగ్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద ఫెడరేషన్. ఇది ప్రస్తుతం 90కి పైగా దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తుంది. 30,000 మందికి పైగా అథ్లెట్ల సమాజాన్ని కలిగి ఉంది. 'మాదకద్రవ్య రహిత పోటీలకు అంకితం' అనే నినాదంతో ఐసీఎన్ ఫిట్‌నెస్ మోడలింగ్, బాడీబిల్డింగ్‌లో న్యాయం, నిజాయితీ, అవకాశాలకు ప్రతీకగా నిలుస్తోంది.

**ఐసీఎన్ ఇండియా గురించి..** ఐసీఎన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న నేచరల్ ఫిట్‌నెస్ ఫెడరేషన్‌లలో ఒకటి. ఇది ప్రస్తుతం బెంగళూరు, గోవా, హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్ తదితర పట్టణాల్లో విస్తరించుకుంటోంది. ఫిట్‌నెస్ సంస్కృతిని మరింత విస్తృతంగా అందుబాటులోకి తేవడానికి మామ్స్ డివిజన్ వంటి ప్రత్యేక విభాగాలను ప్రవేశపెట్టింది. త్వరలోనే పిల్లల పోటీలు (కిడ్స్ కాంపిటిషన్స్) కూడా ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది.

**టైటిల్ స్పాన్సర్ వెల్‌వర్స్‌డ్ గురించి...**

భారతదేశంలో అగ్రగామి హెల్త్ అండ్ వెల్‌నెస్ బ్రాండ్ వెల్‌వర్స్‌డ్. ఇది మాదకద్రవ్య రహిత క్రీడలకు మద్దతు ఇస్తూ.. ఐసీఎన్ తో భాగస్వామ్యంగా ఉంది. అథ్లెట్లకు వేదికపై, వేదిక వెలుపల మెరుగైన అనుభవాన్ని అందించడమే కాక తన 'మానవ సామర్థ్యాన్ని గరిష్ట స్థాయికి చేర్చడం' అనే లక్ష్యానికి అనుగుణంగా ఈ భాగస్వామ్యం కొనసాగుతోంది.

# అలరించిన హర్షిత రెడ్డి, రుచిత రెడ్డిల భరతనాట్య ప్రదర్శన





కొండాపూర్,మేజర్ న్యూస్ : అక్కాచెల్లెళ్ల భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన ఆద్యాంతం ఆకట్టుకుంది. మాదాపూర్ లోని శిల్పకళా వేధికలో శుక్రవారం నిర్వహించిన ఆరంగేట్ర ప్రదర్శనలో కొత్త కాపు హర్షిత రెడ్డి, కొత్తకాపు రుచితా రెడ్డి భరతనాట్య గురువు సంతోష్ కుమార్ తమంగ్ పర్యవేక్షణలో నాట్య మయూరాలుగా మైమరచి నర్తించారు. షణ్ముఖ కౌత్వం, అలరిపు, జతిస్వరం, శబ్దం, పదవర్ణం, నటనం, ఆడినార్, రామచంద్ర భజన, తిల్లాన అంశాలను భరతనాట్యం నృత్యరూపకం నర్తించిన తీరు చూపరులను కట్టిపడేసింది. నాట్యం పట్ల ఇష్టం, గౌరవం, సాధన పట్ల ఏకాగ్రతలను వారి నృత్యం ద్వారా చేయించారంటూ కర్ణాటిక్ సంగీత గురువు డాక్టర్ మీనాక్షి పద్మనాభం అన్నారు. ఈ కార్యక్రమంలో హర్షిత, రుచితల తల్లిదండ్రులు గాయత్రి, జగన్మోహన్ రెడ్డి, భరత నాట్య గురువు డాక్టర్ పీ ఇందిరా హేమ, కూచిపూడి గురువు డాక్టర్ విజయపాల్ పతోత్, వోకల్స్ జయకుమార్ భరద్వాజ, గౌతమ్, గోపాలకృష్ణ, రాయప్రోలు సుధాకర్, వెంకటేశం, రవికుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక స్పృహ అలవర్చుకోవాలి : ఎమ్మెల్యే వివేకానంద




జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రతీ విద్యార్థి తమ చదువుతో పాటు సమాజంపై స్పృహ కలిగి తమ జీవితాన్ని ఉన్నతంగా మలచుకోవాలని ఎమ్మెల్యే వివేకానంద విద్యార్థులకు సూచించారు. శుక్రవారం గుండ్ల పోచంపల్లి మైసమ్మ గూడలో గల డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన "డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ఈవెంట్ లను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సామాజిక స్పృహ, క్లిష్టతరమైన సమస్యల పరిష్కారం, నాయకత్వ లక్షణాలు వంటి వాటిని పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఏకె.అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపల్ వేణు గోపాల్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీయూఎస్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజయం సాధించిన వ్రిహా విద్యార్థులు



మియాపూర్,మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగ సంఘం టీపీయూఎస్ నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ %-% సీజన్ 6లో మొత్తం 20 జట్లతో పోటీ పడి, వ్రిహా స్కూల్ విద్యార్థులు ఛాంపియన్లుగా నిలిచారు. ఈ టోర్నమెంట్‌లో 10వ తరగతి విద్యార్థి చరణ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకోగా, 9వ తరగతి విద్యార్థి అభినవ్ తన అద్భుత ఆటతీరుతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు అందుకున్నారు. విజేతలను చైర్మన్ జి.టి. విజయకృష్ణ డైరెక్టర్ ప్రియ బాంధవి సన్మానించి, విద్యతో పాటు క్రీడల్లో కూడా ముందుకు సాగాలని అభినందించారు.

## పాటలు మధురం...!

సత్య సంగీత సంస్థ త్యాగరాయ గానసభలో నిర్వహించిన సినీ సంగీత విభావరిలో చౌటి రఘునందన్ గాయకుడు పాటలు పాడి అలరించారు.: **ముషీరాబాద్ మేజర్ న్యూస్**





శుక్రవారం పద్మ విభూషణ్ కేంద్ర మాజీ మంత్రి మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా కెపిహెచ్బి టెంపుల్ బస్టాండ్ వద్ద సాయంత్రం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ..ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరయ్యి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కష్టాన్ని నమ్ముకుని సంకల్పమే ఆయుధంగా లక్ష్యాన్ని చేరుకోవడం చిరంజీవి ని చూసే నేర్చుకోవాలని అన్నారు.. ఆయన సినిమాల ద్వారా వినోదాన్ని, విజ్ఞానాన్ని పంచడమే కాకుండా సమాజానికి తన వంతుగా నేత్రదానం, రక్తదానం వంటి చారిటబుల్ ట్రస్ట్ లు ఏర్పాటు చేసి ఎంతోమందినీ ఆదుకుని నేటి యువతకు మార్గదర్శకులుగా చిరంజీవి నిలిచారని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో .. కోఆర్డినేటర్ సతీష్ అరోరా,బసవ శ్రీనివాస్ రావు , భరత్ కుమార్, ఉమామహేశ్వర రావు ,ఎల్ రాజా.. చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# భారత్‌లో కల్మికియా ప్రతినిధి బృందం

**- సాంస్కృతిక, ఆధ్యాత్మిక సంబంధాల బలోపేతం లక్ష్యం - కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్‌తో భేటీ**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారత్, రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలపర్చేందుకు కల్మికియా రిపబ్లిక్ అధినేత బాటు ఖసికోవ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం భారత్ పర్యటనకు వచ్చింది. ఈ పర్యటన ఉభయ దేశాల మధ్య ఉన్న విలువలు, సాంస్కృతిక సంబంధాలు, ప్రపంచ శాంతి, భద్రత కోసం ఉమ్మడి దృక్పథాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ తో భేటీ అయ్యారు. సాంస్కృతిక, ఆధ్యాత్మిక అంశాలపై చర్చించారు. 2026 ఏప్రిల్‌లో జరగబోయే ట్యూలిప్ ఫెస్టివల్ సందర్భంగా భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ఆకర్షణలను ప్రదర్శించే 'ఇండియా డేస్' కల్మికియాలో నిర్వహించేందుకు ఇద్దరూ అంగీకరించారు. 2025 సెప్టెంబర్‌లో ఎలిస్తాలో జరగబోయే మూడవ అంతర్జాతీయ బౌద్ధ ఫోరమ్‌లో పాల్గొనాలని గజేంద్ర సింగ్ శేఖావత్ ను ఆహ్వానించారు. ఈ ఫోరమ్‌లో చారిత్రాత్మక భారత జాతీయ మ్యూజియం నుంచి శాక్యముని బుద్ధుని పవిత్ర అవశేషాలను కల్మికియాకు తీసుకురాబోతున్నారు. రష్యా చరిత్రలో ఇదే మొదటిసారి. ఒక వారం పాటు ప్రత్యేక ప్రదర్శనలో భక్తులు ఈ అవశేషాలను దర్శించే అవకాశం కలగనుంది. వ్లాదిమిర్ పుతిన్ ఆశీస్సులతో జరుగుతున్న ఈ కార్యక్రమం ప్రపంచవ్యాప్తంగా ఉన్న బౌద్ధ సమాజాలను, ఆధ్యాత్మిక అన్వేషకులను ఏకతాటిపైకి తెస్తుంది. ఈ సందర్భంగా కల్మికియా రిపబ్లిక్ అధినేత బాటు ఖసికోవ్ మాట్లాడుతూ భారతదేశం నుంచి శాక్యముని బుద్ధుని పవిత్ర అవశేషాలను కల్మికియాకు ఆహ్వానించడం అపూర్వమన్నారు. సుమారు 30 దేశాల నుంచి 1,000 మందికి పైగా ప్రతినిధులు, ఆధ్యాత్మిక గురువులు ఈ ఫోరమ్‌లో పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఇది బౌద్ధ సంప్రదాయాలే కాక, ప్రపంచ శాంతి, సాంస్కృతిక మైత్రిని బలోపేతం చేసే వేదికగా నిలుస్తుందని తెలిపారు. భారతదేశం శాక్యముని బుద్ధుని ప్రతిష్ఠించిన విగ్రహాన్ని బహుమతిగా అందించనుందన్నారు. ఈ విగ్రహం రష్యాలో ఆధ్యాత్మిక శక్తి కేంద్రంగా ప్రపంచ సాంస్కృతిక హబ్‌గా రూపుదిద్దుకుంటున్న ఎలిస్తా బౌద్ధ పార్క్‌లో ప్రతిష్ఠించబడనుందని తెలిపారు. భారత, రష్యాల మధ్య దశాబ్దాలుగా ఉన్న పరస్పర విశ్వాసం, మద్దతుతో బలపడిన ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెఖావత్ మాట్లాడుతూ ఈ సంబంధం నిజంగా మనస్సుకు మనస్సు కలిసిన బంధమన్నారు. కష్ట కాలాల్లో రష్యా ఎప్పుడూ భారతదేశానికి అండగా ఉంటుందని ఆయన గుర్తు చేశారు. ఈ పర్యటన గ్రేట్ పేట్రియాటిక్ వార్ (1941%–%1945)లోని గ్రేట్ విక్టరీ 80వ వార్షికోత్సవం సందర్భంలో కూడా జరుగుతోంది. సోవియట్ దళాలతో కలిసి పోరాడిన భారత సైనికుల అమూల్యమైన సహకారం ఈ ఉమ్మడి చరిత్రలో మూల స్తంభంగా నిలిచింది. 'కల్మికియా' యూరప్‌లో బౌద్ధులు అధికంగా ఉన్న ఏకైక ప్రాంతం. పశ్చిమంలో బౌద్ధ ధర్మానికి ప్రధాన కేంద్రం కూడా. సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటకానికి ప్రత్యేక గమ్యస్థానంగా రూపుదిద్దుకుంటోంది. 2024లో ఈ రిపబ్లిక్‌ను 4.6 లక్షల మంది పర్యాటకులు, 18 లక్షల మంది ఒకరోజు సందర్శకులు దర్శించారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ఈ ప్రాంతంపై పెరుగుతున్న ఆసక్తికి నిదర్శనం. ఎలిస్తా బౌద్ధ పార్క్‌లో ప్రధాన బౌద్ధ దేశాల ముఖ్యమైన శిల్పకళా కట్టడాల సూక్ష్మ నమూనాలను ప్రదర్శించనున్నారు. అందులో భారతదేశానికి ప్రత్యేక గౌరవ స్థానం కల్పించనున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా రష్యన్లలో భారత సంస్కృతి పై అవగాహన పెంపొందించడంతో పాటు, రెండు దేశాల మధ్య విద్యా, సాంస్కృతిక పర్యాటకాన్ని ప్రోత్సహించడం లక్ష్యం. **కల్మికియా గురించి..** కల్మికియా రిపబ్లిక్ రష్యాలోని కాస్పియన్ ప్రాంతంలో ఉన్న ఇక ఫెడరల్ ప్రాంతం. యూరప్‌లో బౌద్ధులు అధికంగా ఉన్న ఏకైక ప్రాంతంగా నిలిచింది. ఆధ్యాత్మికత, సంస్కృతి, పెట్టుబడి అవకాశాల సంగమం. ఈ రిపబ్లిక్ గ్లోబల్ బ్రాండ్ 'కల్మికియా: ఎ ప్లేస్ ఆఫ్ పవర్' దీని దృష్టిని ప్రతిబింబిస్తుంది. అంతర్జాతీయ సహకారానికి అగ్రగామి కేంద్రంగా ఎదగడమే దీని లక్ష్యం.

# యూరియా అధికధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు

▶▶ ఇర్విన్‌లోని ఆధీకృత డీలర్‌షాపుల్లో యూరియా నిల్వలు పరిశీలించిన ఏడిఏ శోభారాణి, ఏఓ అరుణకుమారిలు

▶▶ క్వాలిటీ సీడ్ ఇన్ ఎవ్రీ విలేజ్‌లో భాగంగా సాగుచేసిన వరిపంటలను పరిశీలించిన అధికారులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 22): ఆధీకృత డీలర్లు యూరియాను రైతులకు ప్రభుత్వం నిర్ధేశించిన రేట్లకంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠినచర్యలు తప్పవని ఆమనగల్లు ఏడిఏ శోభారాణి హెచ్చరించారు. రైతుల సహ్వాతి లేకుండా యూరియాతో పాటు ఇతర ఎలాంటి ఫురుగుమందులు, ఎరువులు అంటగట్టవద్దని ఆమె సూచించారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో వ్యవసాయశాఖ ద్వారా అనుమతిపొందిన ఆధీకృత డీలర్ షాపులను శుక్రవారం మాడ్గుల మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారితో కలిసి ఆమనగల్లు ఏడిఏ శోభారాణి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా షాపుల్లో యూరియా నిల్వలు పరిశీలించి యూరియాను అధికధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం గ్రామ శివారులో క్వాలిటి సీడ్ ఇన్ ఎవ్రీ విలేజ్ కార్యక్రమంలో భాగంగా సాగుచేసిన వరిపంటను ఏఇఓలు, రైతులతో కలిసి వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించారు. అదేవిధంగా పత్తిపంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండల పరిధిలోని వివిధ వ్యవసాయ క్లస్టర్ల ఏఇఓలతో ఏడిఏ శోభారాణి, ఏఓ అరుణకుమారిలు సమీక్షా నిర్వహించారు. ఈ కారక్రమంలో ఆయా క్లస్టర్ల ఏఇఓలు రాజేష్‌నాయక్, ప్రియాంక, రైతులు, ఆధీకృత డీలర్లు పాల్గొన్నారు.

# రామోజీఫిల్మ్‌సిటీ ఆక్రమణలను అడ్డుకొని చెరువులను కాపాడాలి

▶▶ సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ▶▶ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సీపీఎం నాయకుల ఫిర్యాదు

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఆగుస్టు-22) : రామోజీఫిల్మ్‌సిటీ యాజమాన్యం ఆక్రమణలను అడ్డుకొని కబ్జాకు గురైన చెరువులను కాపాడాలని సీపీఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ వేముల కత్వా, ఇందిరాసాగర్, పటేల్‌కుంట చెరువుల ఎఫ్‌టీఎల్ పరిధిని ఆక్రమించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టారన్నారు. వేముల కత్వాను ఆక్రమించి ఎఫ్‌టిఎల్ పరిధిలో భారీ గోడ నిర్మాణం చేశారన్నారు. అలాగే పటేల్‌కుంట బఫర్‌లో యధేశ్చగా రోడ్డు నిర్మాణం చేపట్టారన్నారు. సర్వే నెంబర్ 307లో 60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండగా అందులో 20 ఎకరాలు ఉషోదయ ఎంటర్ ప్రైజెస్ పేరుతో నమోదై ఉందన్నారు. అదేవిధంగా సర్వే నెంబర్ 301లో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన 6 ఎకరాల భూమిని ఆక్రమించి కోర్టు ఆర్డర్‌తో భయభ్రాంతులకు గురిచేస్తు ఫిల్మ్‌సిటీ ఆధీనంలో ఉంచుకున్నారని ఆరోపించారు. సర్వే నెంబర్ 251లోని 10 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందన్నారు. చెరువులు కబ్జాకు గురైతున్నాయని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు పలు మార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోని అధికారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరామన్నారు. అనాజ్‌పూర్ గ్రామంతో పాటు దిగువన ఉన్న సుమారు 10 గ్రామాలకు సాగు, తాగునీరు అందించే ఈ చెరువులను కబ్జాచేసిన కబ్జాదారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేసి చెరువులను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహా, నాయకులు వరకాల ముత్యాలు, మహేష్, బాల్‌రాజ్, కావాలి రాములు, మల్లయ్య, ఇంజమూర్ రవి, వెంకటేశ తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయం..!

- భారీ వర్షాలకు కాలనీల రోడ్లు చిందరవందర
- ఏ కాలనీకి వెళ్లినా గుంతలు, బురద రోడ్లు
- హయత్ నగర్ పరిధిలోని విజయవాడ హైవే పై మోకాళ్ల లోతు గోతులు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నగర శివారు ప్రాంతాలైన హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్లలోని ఆయా కాలనీల రోడ్లు గుంతల మయంగా మారాయి. రోడ్లు లేని కాలనీల్లో పరిస్థితి మరీ దారుణంగా మారింది. ఎక్కడ చూసినీ బురద, గుంతలతో కూడిన రోడ్లతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా హయత్ నగర్ పరిధిలోని విజయవాడ హైవేపై మోకాళ్ల లోతు గోతులు ఏర్పడడంతో ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహనదారులు అంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరతున్నారు.

**కాలనీల్లో రోడ్లు చిందరవందర..**ఎల్బీనగర్ నియోజకవర్గంలోని హయత్ నగర్, మన్సూరాబాద్, నాగోల్ డివిజన్ల పరిధిలోని శివారు కాలనీల్లో ఇప్పటికీ మట్టిరోడ్లే దర్శనమిస్తుంటాయి. జీహెచ్ఎంసీల భాగమైనా అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కాలనీల వైపు కన్నెత్తి చూడకపోవడంతో మట్టి, రాళ్ల రోడ్లలోనే స్థానికులు ప్రయాణిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న కుండపోత వానలతో ఆయా రోడ్లు చిందరవందరగా మారాయి. ఉదయం విద్యార్థులు స్కూళ్లకు వెళ్లాలంటే గుంతల్లో నీరు నిండి రోడ్డుపై నడవలేని దుస్థితి ఏర్పడింది. స్కూల్ బస్సులకు గుంతలతో ఇబ్బందులు ఏర్పడి, ఎక్కడ బురదలో ఇరుక్కుపోయో తెలియని పరిస్థితులు దాపురించాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి ఏదో ఒక పనులు చేసుకునేందుకు బయటకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో ఇలాంటి గుంతలు, బురద మయంగా ఉన్న రోడ్లతో ఇక్కట్లు తప్పడం లేదని అంటున్నారు.

**హైవేపై హెలెవల్ గుంతలు..!** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని మన్సూరాబాద్, హయత్ నగర్ డివిజన్ల గుండా వెళ్తున్న విజయవాడ హైవే పై ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహనదారులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇటీవల కురిసిన వర్షాలకు హైవేపై పలుచోట్ల మోకాళ్లలోతులో గోలుతు ఏర్పడ్డాయి. దీంతో పెద్దపెద్ద వాహనాల నుంచి ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లేందుకు వీలులేకుండా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో వచ్చిన వాహనదారులు ఆయా గుంతల్లో స్కిడ్ అయి కింద పడిన ఘటనలు కూడా ఉన్నాయి. అంతేకాకుండా ఈ గుంతలతో ఉదయం వేళల్లో బారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ట్రాఫిక్ పోలీసులు రద్దీని తగ్గించే ప్రయత్నం చేసినా, గుంతల్లో వాహనాలు మెల్లిగా కదలడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. ముఖ్యంగా హయత్ నగర్ బస్టాప్ నుంచి ఆటో నగర్ వరకు ట్రాఫిక్ జామ్ నిత్యం ఏర్పడుతుండడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదని చెబుతున్నారు. అటు కాలనీల్లో ఇటు హైవే రహదారిపై గుంతలతో ఇబ్బందులు పడుతున్నామని, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

: యూఎస్పీసీ నేతలు

మంచాల, మేజర్ న్యూస్ (ఆగస్టు 22) : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినప్పటికీ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో తీవ్రమైన జాప్యాన్ని ప్రదర్శిస్తుందని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పీసీ) నేతలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యూఎస్పీసీ స్టీరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ నాయకులు డాక్టర్ జగన్నాథ్, డాక్టర్ ఎండీ అజ్మత్ ఖాన్, తుల్జరాం మాట్లాడుతూ.. యూఎస్పీసీ ఆధ్వర్యంలో నేడు ఇందిరా పార్క్ ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. మేనిఫెస్టోల్లో పొందుపరిచిన ఎన్నికల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచడం లేదన్నారు. నూతన జిల్లాలకు డీఈవో పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ ఈవో, నూతన మండలాలకు ఎంఈవో పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి , ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలలకు 5,571 పీఎస్ హెచ్ఎం పోస్టులను మంజూరు చేయాలని, డీఎడ్, బీఎడ్ అర్హతలున్న ప్రతి ఎస్జీటీకి పీఎస్ హెచ్ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలన్నారు. పండిట్ , పీఈటీ అప్ గ్రేడేషన్ ప్రక్రియ పూర్తి అయినందున జీవో 2,3,9,10లను రద్దు చేసి జీవో 11, 12 ప్రకారం పదోన్నతులు కల్పించాలన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు మార్గదర్శకాలను సవరించాలని, వివిధ జిల్లాల్లో జరిగిన పైరవీ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలని, గురుకుల టైం టేబుల్ సవరించాలని , కేజీబీవీ , మోడల్ స్కూల్స్ , గిరిజన సంక్షేమ , ఎయిడెడ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం
23 ఆగస్టు 2025

# పాపం అని కూతురుకు అపార్ట్‌మెంట్ రాసిస్తే....తండ్రినే ఇంటినుంచి గెంటివేసిన ఘరానా కూతురు

## తండ్రి ఇచ్చిన ఆస్తిని తిరిగి కూతురునుంచి రాబట్టి తండ్రికి అప్పగించిన ఆసిఫ్‌నగర్ మండల తహసీల్దార్ సిరిప్రగడ జ్యోతి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః తన కూతురు ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో,తన పేరిటనున్న అపార్టుమెంట్‌ను మానవత్వంతో స్పందించి చిన్న కూతురుకు తన ఆస్తిని రాసి ఇవ్వగా, బుద్ధి గడ్డితిని, కన్న తండ్రినే ఇంటినుంచి గెంటివేసింది. దీంతో ఒంటరిగానున్న తండ్రి ఎంతో మధనపడిపోయాడు. చివరగా బాధితుడు తన కూతురుకు రాసిచ్చిన ఆస్తిని తిరిగి తనకు అప్పగించేందుకు తగిన సహకారం అందించాలని పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్-2007 కింద హైదరాబాద్ జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి ఎంతో పకడ్బందిగా అమలుచేసి,తండ్రి ఆస్తిని తిరిగి బిడ్డనుంచి రాబట్టి తండ్రికి అప్పగించి సీనియర్ సిటిజన్స్‌కు తగిన న్యాయం చేశారు. మురాద్‌నగర్ ప్రాంతానికి చెందిన తండ్రి సయ్యద్ అహ్మద్ అలీ తన ఇంటిని కూతురు ఇస్రా అహ్మద్ తీసుకుని అనుభవిస్తున్న కూతురు, ఆ తర్వాత తండ్రిని ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహారిస్తుండడంతో, ఇక ఏమాత్రం కూతురుమీద మమకారం చూపకుండా ,తన ఇంటిని తిరిగి తనకు అప్పగించి తగిన న్యాయం చేయాలంటూ హైదరాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నేరుగా ఫిర్యాదు చేశారు. సీనియర్ సిటిజన్స్ ఫిర్యాదును స్వీకరించిన జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి, పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్‌కు తగిన న్యాయం చేయాలంటూ ప్రత్యేకంగా ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతిని ఆదేశించారు. దీంతో మండల తహసిల్దార్ ఎస్.జ్యోతి వెంటనే స్పందించి,బాధితుడి కూతురుకు ఇల్లును ఖాళీ చేయాలంటూ తగిన నోటీసు ఇచ్చిన,అందుకు ఆమె ఏమాత్రం స్పందించలేదు. దీంతో ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న మండల తహసిల్దార్ ఎస్. జ్యోతి ప్రత్యేకంగా గురువారం బాధితుడితోపాటు మండల సిబ్బంది, స్థానిక పోలీసులను వెంట బెట్టుకుని మురాద్‌నగర్ లోగల సయ్యద్ అహ్మద్ అలీ ఇంటికి వెళ్ళారు. అయితే, ఆ ఇంట్లోనున్న కూతురు ఇస్రా అహ్మద్ ఏంతమాత్రం ఇంటి తలుపులు తీయకుండా లోపలినుంచి గడియవేసుకుంది. సుమారు రెండు గంటలపాటు తహసిల్దార్,బాధితుడు,పోలీసులు ఇంటి బయటే నిలబడిపోయారు. ఏంతకు బాధితుడి కూతురు తలుపులు తీయకపోవడంతో, బయటినుంచి తాళాలను తీసే వాడిని పట్టుకువచ్చి,ఇంటి తలుపులు తీయించి, కూతురునుంచి, తండ్రికి తిరిగి ఇంటిని అప్పగించడంతో, ఒక్కసారిగా సీనియర్ సిటిజన్ కళ్ళల్లోనుంచి ఆనంద బాష్పాలు రాలాయి. ఏట్టకేలకు తన ఇంటిని తనకు అప్పగించినందుకు బాధితుడు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరికి,హైదరాబాద్ డివిజన్ ఆర్డీవో కె. రామకృష్ణ, ఆసిఫ్‌నగర్ మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతికి,స్థానిక పోలీసు అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఇదిలా ఉండగా బాధితుడి కూతురుమాత్రం తనకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని,తన తండ్రియే, తనను కావాలనే తనమీద కక్షగట్టి,రాసి ఇచ్చిన ఇంటిని తిరిగి లాక్కొంటున్నాడంటూ తహసిల్దార్ ఏదుట కన్నీళ్ళ పర్యంతం అయి,చివరికి తానే చచ్చిపోతానంటూ తన చేతులతో గొంతు నులిమి వేసేందుకు ప్రయత్నించగా, ఓ మహిళా పోలీసు అడ్డుకున్నారు.

# చాతిరి కృష్ణస్వామి సాగర్,మాజీ కార్యదర్శి,శ్రీసరస్వతి శిశు మందిర్ కార్వాన్ శాఖ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీసరస్వతి శిశు మందిర్ కార్వాన్ శాఖ మాజీ కార్యదర్శి చాతిరి కృష్ణస్వామి సాగర్ చికిత్స పొందుతూ నిమ్స్ ఆసుపత్రిలో మృతి చెందినట్లు ఆయన చిన్న కుమారుడు కళ్యాణ్ సాగర్ తెలిపారు. మృతి చెందిన చాతిరి కృష్ణస్వామి సాగర్ గతంలో జియాగూడలో రాత్రి పాఠశాల (నైట్ ట్యూషన్) నిర్వహించేవారని,ఆయన మంచి రంగస్థల కళాకారుడని,సామాజీక సేవాతత్పరులు,వారి సేవా గుణ,గణాలను గమనించి కార్వాన్ శిశు మందిర్ పాఠశాలకు కోశాధికారిగా, సహ కార్యదర్శిగా, కార్యదర్శియేగాక మండల్ ప్రముఖ్‌గాకూడ ఎంతో సేవలు అందించారు. చాతిరి కృష్ణస్వామి సాగర్, పుప్పాల వేంకటేశ్వర్‌రావులు గురువు,శిష్యులుగా ఉండేవావారు. చాతిరి కృష్ణస్వామి సాగర్ పెద్ద కుమారుడు ప్రవీణ్‌కుమార్ సాగర్ నివాసం అత్తాపూర్‌లోని నలందనగర్‌లోనుంచి ఆయన అంతిమ యాత్ర బయలుదేరి, అక్కడినుంచి పురానాపూల్‌లోని శ్మశాన వాటికకు తీసుకువచ్చి, అక్కడే అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు,శిశు మందిర్ టీచర్ల బృందం మాట్లాడుతూ చాతిరి కృష్ణస్వామి సాగర్ అందించిన సేవలు ఏప్పటికి మర్చిపోలేనివని ఆయన మరణం తమకు ఎంతో బాధకు గురిచేసిందని,ఆయన ఆత్మకు తగిన శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చూపుతున్న ప్రభుత్వం

## - జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి

హయత్ నగర్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చూపుతోందని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆరోపించారు. జిహెచ్‌ఎంసి పరిధిలోని బీజేపీ కార్పొరేటర్లతో సెక్రటేరియట్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రజా సమస్యలు రోజురోజుకు పెరుగుతున్న ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్లు చెరువుల్లో మారిపోయాయని, రామంతపూర్ విద్యుత్ షాక్ ఘటన ఎందుకు నిదర్శనం అన్నారు. మేనేజ్ వ్యవస్థ పూర్తిగా కుప్పకూలిపోయిందని ట్రాఫిక్ నియంత్రణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. పేదలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయడం లేదని, నగరంలో హత్యలు, గంజాయి బ్యాచ్ లో ఆగడాలు పెరిగిపోతున్నాయని దీంతో శాంతిభద్రతలో స్థితి దారుణంగా పడిపోయిందన్నారు. ఐదు సమస్యల పరిష్కారాన్ని కోరుతూ సేవ్ హైదరాబాద్ నినాదంతో ' చలో సెక్రెటరియేట్ ' కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అరెస్టైన మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు శుక్రవారం తలపెట్టిన సెక్రటేరియట్ ముట్టడి లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డినీ పోలీసులు అరెస్ట్ అరెస్టు చేశారు. ఈమెరకు ఆయన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తన నిరసనను బిజెపి కార్యకర్తలతో కలిసి వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రములో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీల ను రెండు ఏళ్లయిన అమలు చేయకపోవడం సిగ్గుచేటని ఆగ్రహించారు. గ్రేటర్ ప్రాంతంలో చిన్న వర్షాలకే పొంగి పొర్లుతున్న అస్తవ్యస్త డ్రైనేజీల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రేవంత్ సర్కార్ ముద్దు నిద్ర వీడడం లేదని విమర్శించారు. యావత్ తెలంగాణ ప్రజలను నమ్మించి బూటకపు మాటలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ఛలో సెక్రటేరియట్ ముట్టడినీ చేపట్టినట్లు పేర్కొన్నారు. తమను ప్రజాస్వామికంగ అరెస్టు చేసి స్టేషన్ లో నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు ,కార్యకర్తలు మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హెచ్‌ఎండిఏ ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

## హెచ్‌ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్

## 34 కేంద్రాల ద్వారా ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కి ఏర్పాట్లు






హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):నగరీకరణలో అత్యంత ప్రధానమైన సమస్య కాలుష్యం ‚ అది గాలి, నీరు లేదా నేల కాలుష్యం కావచ్చు. జనసాంద్రత, రవాణా, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలు దీనికి కారణాలు. హెచ్‌ఎండిఏ లో చాలా కాలంగా "ఎకో గణేశ్" "గ్రీన్ గణేశ్" "మట్టి వినాయకుడు" అనే కాన్సెప్ట్‌ను ప్రోత్సహిస్తోంది. ఈ విగ్రహాలను నీటిలో నిమజ్జనం చేయడం వల్ల నీటి నాణ్యతపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదు. వాస్తవానికి, 2017 సంవత్సరం నుండి హెచ్‌ఎండిఏ , ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (%ూశీ%) విగ్రహాల వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజలకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలనులిలి పంపిణీ చేస్తోంది. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా హెచ్‌ఎండిఏ మొత్తం ఒక లక్ష 8 అంగుళాల మట్టి వినాయక విగ్రహాలును ప్రజలకు, స్వచ్ఛంద సంస్థలకు హైదరాబాద్‌లోని 34 కేంద్రాలలో ఉచితంగా పంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేసింది. దీని ద్వారా ప్లాస్టిక్ వినియోగం మానుకోవడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే హెచ్‌ఎండిఏ లక్ష్యం. ఉచిత పంపిణీ 24 ఆగస్టు 2025 నుండి 26 ఆగస్టు 2025 తేదీ వరకు పంపిణీ చేయబడును స్థలాల జాబితా మరియు సంబంధిత అధికారుల వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి పరిశీలించండి.

శ్రీకాంత్ రెడ్డి, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ హెచ్‌ఎండిఏ %- 7075465846
విగ్రహ పంపిణీ ఇంచార్జ్‌లు, కె. శంకర్, ఈ ఈ%- 9849909845
జి. గణేష్, డిప్యూటీ ఈ ఈ- 7989371104

# విద్యార్థులకు మెరుగైన విద్య బోధనను అందించేందుకు కృషి చేయాలి-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః విద్యార్థులకు మెరుగైన విద్య బోధనను అందించేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. శుక్రవారం ఖైరతాబాద్‌లోని నిశుల్క్ ప్రభాత్ హైస్కూల్‌ను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతిలో 90శాతం ఉత్తీర్ణతకాగా, అందులో 56 మందికి ఉన్నత ఫలితాలు సాధించారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు రేపటి దేశ భవిష్యత్‌అని గుణాత్మకమైన విద్యా బోదనను అందించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనను అందించేదిశగా దాతలు ఒకటవ తరగతినుంచి 10వ తరగతివరకు ప్రొజెక్ట్‌ద్వారా డిజిటల్ విద్యా బోధన తీరు,వారు అందిస్తున్న సహకారంపట్ల అభినందనలు తెలియజేశారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ పాఠశాలలోని లైబ్రరీ,కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్,స్పోర్ట్స్ రూమ్,స్కిల్ డెవలప్‌మెంట్‌లో విద్యార్థులు స్టిచ్చింగ్‌చేసిన వస్తువులను ఎంతో ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మధ్యాహ్న భోజనంను పరిశీలించి,విద్యార్థులకు నోట్ బుక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ మండల తహసిల్దార్ ఎం. ప్రేమ్‌కుమార్,శ్రవణ్‌కుమార్, నారే వి, వైస్ ప్రెసిడెంట్ మేజర్ శివకుమార్,ట్రేజర్ కమ్ కరస్పాండెంట్ గోవింద్ చండక్,రాకేష్ భట్,ప్రిన్సిపల్ కరుణాకర్‌రెడ్డి,వైస్ ప్రిన్సిపల్‌ఎన్.ఎస్. గాయత్రి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.